నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 24 జూలై 2023

ఆత్మకూర్ సీఐగా డి రవి రాజు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల నూతన సీఐగా డి రవి రాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్‌లో ఉన్న రవి రాజును శుక్రవారం సీపీ రంగనాథ్ బదిలీ చేస్తూ ఆత్మకూర్‌కు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రవి రాజు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో మండలాన్ని కొనసాగేవిధంగా చూసేందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ములుగు నూతన ఎస్సై వెంకటేశ్వర్‌ను కలిసిన రవియాదవ్

నవతెలంగాణ- ములుగు

ములుగు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, యాసం రవి కుమార్, నూనేటి శ్యామ్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిని రాజు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండెబోయిన రమేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు బోడ రఘు, పట్టణ నాయకులు మాదారపు రాజు, బోడ సతీష్, ఓరుగంటి అనిల్, గంధం విజేందర్, కొత్తకొండ రమేష్, రాజేందర్, మైనార్టీ నాయకులు సలీం, జాఫర్, ఓరుగంటి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.



'ఇండోర్ స్టేడియం'లో నీటి కరువు !

నిరుపయోగంగా దర్శనమిస్తున్న మరుగుదొడ్లు

క్రీడాకారులకు తప్పని ఇక్కట్లు

నవతెలంగాణ-వరంగల్



ఇండోర్ స్టేడియంలో నీటి వసతి లేక క్రీడాకారులు సుమారు 6నెలల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడిపిస్తున్న ఇండోర్ స్టేడియానికి నల్లా కనెక్షన్ అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనుల నిమిత్తం తవ్వగా నల్ల కనెక్షన్‌ను తొలగించారు. దీంతో నీటి వసతి లేక 15 మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని క్రీడాకారులు వాపోతున్నారు. వ్యక్తి గత అవసరాలకు ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొని ఉందని వాపోతున్నారు. దీంతోఇండోర్ స్టేడియానికి రావాలంటే కొంతమంది క్రీడాకారులు అనాసక్తి చూపుతున్నారని తెలిసింది. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుండి 9గంటల వరకు సుమారు 10 గంటల పాటు ఇండోర్ స్టేడియంలో 95మంది క్రీడాకారులు వస్తారని సమాచారం. ఇంత మంది క్రీడాకారులు వస్తుంటే వారికి సరిపడా మరుగు దొడ్లు ఉన్నప్పటికీ నీటి వసతి లేక నిరుపయోగంగా మారిన పరిస్థితి. వేసవిలో క్రీడాకారుల శిక్షణ శిబిరాల్లో కూడా ట్యాంకర్ల నుండి నీళ్లు తెప్పించి శిక్షణ శిబిరాలు తూతూ మంత్రంగా వెళ్లదీశారు. కనీసం తాగడానికి కూడా నీళ్లు లేక ఓ క్రీడాకారుడు కొన్ని రోజులు డబ్బులు ఇచ్చి మినరల్ వాటర్ క్యాన్లు తెప్పించాడాని క్రీడాకారులు పేర్కొంటున్నారు. షటిల్ ఆడేందుకు 15 మంది క్రీడాకరిణిలు, 80 మంది క్రీడాకారులు వస్తున్నట్టు సమాచారం. వీరంతా అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.ఇప్పటికైనా నీటి సౌకర్యం కల్పించాలని క్రీడాకారులు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే గతంలో షటిల్, జిమ్, టేబుల్ టెన్నిస్, జూడో వంటి క్రీడలు ఆడించేవారు. ప్రస్తుతం షటిల్, టేబుల్ టెన్నిస్‌కు మాత్రమే శిక్షణ ఇస్తున్నటుట సమాచారం. మిగతా క్రీడలు వేసవి కాల శిక్షణ శిబిరానికే పరిమితమయ్యాయని, యోగా, జూడో, క్యారమ్, చెస్ ఆటల పై అసక్తి ఉన్నప్పటికి మెళుకువలు నేర్చుకోవడంలో వెనుకబడుతున్నారనే విమర్శ లొస్తున్నాయి. ఇప్పటికైనా ఇండోర్ స్టేడియంలో నెలకొన్న అరకొర వసతులను శాశ్వతంగా పరిష్కరిం చాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నీటి వసతి కల్పించాలి : మనస్విని క్రీడాకారిణి

క్రీడలపై మక్కువతో షటిల్ ఆటలలో మెలకువలు నేర్చుకో వడానికి ప్రతిరోజు సాయంత్రం ఇండోర్ స్టేడియం కు వస్తాను ఇండోర్ స్టేడియంలో నీటి వసతి లేకపోవడం వల్ల మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి అందువల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే నీటి సౌకర్యం కల్పించాలి



త్వరలో నీటి సమస్య పరిష్కరిస్తాం :

ఇండోర్ స్టేడియం లో నీటి సమస్య ఉన్నది వాస్తవమే.కొన్ని నెలల క్రితం మేయర్ కు నీటి వసతి కల్పించాలని చెప్పిన,వెంటనే బోర్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బోర్ వేసే వరకు ట్యాంకర్ తో తెప్పించి నీటి వసతి కల్పిస్తా ను. మరొక సారి నీటి సమస్య గురించి మేయర్ కు ఇంజనీరింగ్ అధికారులకు చెప్పి ,సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తాను.



-శంకర్ లింగం, ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జి అధికారి



ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటా

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన సుమారు 50మంది బీఎస్పీ పార్టీ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి సూరారపు నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు కాకర్ల ఎల్లయ్య, బీజేపీ నుండి బుర్ర వెంకన్న మరియు సంజీవ్ గౌడ్, హెచ్ గణేష్, ప్రశాంత్‌తోపాటు మరో 50మందికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరదన్నపేట ఎమ్మెల్యే ఆరోరి రమేష్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతనికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జడ్పిటిసి మార్గ భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తుల్లా కుమారస్వామి, లేబర్తి గ్రామ సర్పంచ్ వస్తాం రాజు, ఎంపీటీసీ ఉమాదేవి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ పెంపు ప్రశంసనీయం

ఎంపీ మాలోత్ కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్



వికలాంగుల పింఛన్‌ను రూ.1,000 పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎం కేసీఆర్ శనివారం ఉత్తర్వులు జారీ చేయడం ప్రశంసనీయమని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి ఎంపీ మాలోత్ కవిత వికలాంగులతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లా డారు. ప్రతి నెలా రూ. 3,016 పెన్షన్ అందుకుంటున్న విక లాంగులు, ఈ పెంపుతో రూ.4,016 పెన్షన్ ను అందుకోబోతున్నారని అన్నారు. వికలాంగుల పింఛన్‌ను పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, నెల్లికుదురు వైస్ ఎంపీపీ జెల్లీ వెంకటేష్, వార్డు కౌన్సిలర్ అర్షిక రవిష్, శంకర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, నల్లని నవీన్ రావు, పంజాల శ్రీనివాస్, చాపల నగేష్, బాణోత్ రాము మనాది రాజేష్ పాల్గొన్నారు.

పంచాయితీకి రాలేదని ఇంటికి తాళం !

ఇదీ పెద్దమనుషుల నిర్వాకం ?



ఆలస్యంగా వెలుగులోకి

నవతెలంగాణ-మల్హర్‌రావు



పంచాయితీకి పిలిస్తే రాలేదని పలువురు పెద్దమనుషులు ఓ కుటుంబం ఇటింకి తాళం వేసిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు మేనం నారాయణ ఈ ఘటనపై కొయ్యూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని, పలువురు పెద్దమనుషులపై కేసు సైతం నమోదైనట్టు సమాచారం. మేనం నారాయణకు తన బంధువులకు భూతగాధపై ఈ నెల 14న గ్రామంలో పంచాయితీ పెట్టగా నారాయణ వెళ్ళలేదు. ఇదే రోజు రాత్రి 7గంటలకు మేనం కిశోర్, మేనం సమ్మక్క, కామ మొండి, సర్పంచ్ భార్య సుంకరి రాణి తదితరులు వచ్చి గొడవ చేశాడని, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశాడని తెలిసింది. దీంతో వారు ఇంటికి తాళం వేసి నారాయణ బామ్మర్ది తూండ్ల మొండయ్య ఇంటిలో తలదాచుకున్నట్టు తెలిసింది. మరుసటి రోజు18న నారాయణ ఇంటికి వెళ్లి చూసేసరికి తాళం పగలగొట్టి ఉంది. ఇందుకు మేనం కిశోర్, మేనం సమ్మక్క, కామ మొండి, కామ బాపు, గుమ్మడి రాజేందర్, గుమ్మడి సుమలత, సర్పంచ్ భార్య సుంకరి రాణి కారణమని నారాయణ తెలిపారు. దీంతో వారిపై ఏఎస్ఐ కుమారస్వామి కేసు నమోదు చేసినట్లు సమాచారం. దీంతో గ్రామ పెద్దమనుషుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టు తెలుస్తోంది.

ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ పి కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజలకు పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా పోలిస్ కార్యాలయంలో ఎస్పిగా చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎస్ఐ మొదలుకుని జిల్లా పోలీస్ అధికారుల వరకు అందుబాటులో ఉంటారని, పోలీస్ స్టేషనులకు న్యాయం కోసం వచ్చే బాధితులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఎస్పీ గారు సూచించారు. బాధితులకు, పేదలకు అండగా ఉండేందుకు పోలీసు వ్యవస్థ ఉందని, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పి కరుణాకర్ గారు అన్నారు. గారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కషి చేస్తామని, వామపక్ష తీవ్రవాదంతో పాటు, అసాంఘిక కార్యకాలపాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పి గారు హెచ్చరించారు. అనంతరం జిల్లా పోలీస్ పోలిసు అధికారులు సిబ్బంది, నూతన ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధులను ఆదరించాలి : లియోపోల్డ్ గిరెల్లి

నవతెలంగాణ-కాజీపేట

వృద్ధులను ఆదరించాలని పోప్ దూత లియోపోల్డ్ గిరెళ్ళి అన్నారు. ఆదివారం కాజీపేట లోని ఫాతిమా కేథడ్రాల్ చర్చిలో ఆయన ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 3వ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాప్యం శాపం కాదని, కుటుంబ సభ్యులు పెద్దలను ఆదరించాలని అన్నారు. ముంబై కార్డినల్ ఓస్వాల్డ్ గ్రేషియస్ మాట్లాడుతూ... ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని అన్నారు. ఫాతిమా కేథడ్రాల్ చర్చ్ లో మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు బిషప్ బాలను అభినందించారు. అనంతరం పలువురు వృద్ధ దంపతులను బిషప్‌లు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఫాతిమా కేథడ్రాల్ చర్చ్ ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్ నేతృత్వంలో విచారణ కౌన్సిల్ సభ్యులు పోప్ దూత గిరెల్లిని, కార్డినల్ ఓస్వాల్డ్ గ్రేశియస్, బెల్లారి బిషప్ హెన్రీ డిసౌజా లను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చర్చి జాయింట్ ట్రెజరర్ శౌరీలు, జి సుమ, కె రాణి విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, ఫాదర్ డి విజయపాల్, ఆర్ ప్రవీణ్, థామస్ కిరణ్, విచారణ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి టామీ, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు టిక్కు , కిరణ్, భాస్కర్, సంయుక్త కార్యదర్శులు పి. శ్రీనివాస్, ప్రవీణ్, జి. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ-కాజీపేట



వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొం డలో వరంగల్ నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనం తరం వడ్డేపల్లి బండ్‌ను సందర్శించి మాట్లాడారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పను లను చేపట్టి సకాలంలో పూర్తిచేయాలని, సిఎంఎ, సాధారణ నిధులు, పట్టణ ప్రగతి కింద జరుగు తున్న అభివృద్ధి అంశాలపై డివిజన్ల వారీగా ముని సిపల్ అధికారులతో సమీక్షించినట్టు తెలిపారు. నగర అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఉన్న పార్కులను సుందరీకరించాలని అన్నారు. వడ్డేపల్లి బండ్ సుందరీకరణకు అదనపు నిధుల కేటాయింపు కోసం పర్యవేక్షించి అధికారులను ఆదేశించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎలకంటి రాములు ఈఈ రాజయ్య,డిఈలు సంతోష్, రవి కుమార్, ఏఈలు శ్రీకాంత్, విజయలక్ష్మి, వెంక టేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అపోస్తొలిక రాయబారిని కలిసిన చీఫ్ విప్

కాజీపేట ఫాతిమానగర్ లోని కేథడిల్ చర్చిలో పోప్ దూత భారత దేశ, నేపాల్ అపోస్తొలిక రాయబారి లియోపోల్డో జిరెల్లి, బాయ్ అగ్రి పీఠ కాపరి ఓస్వల్డ్ కార్డినల్ గ్రాషియాసు, గోవా దామన్ అగ్ర పీఠ కాపరి కార్నర్, ఏలూరు అగ్రి పీఠ కాపరి జయరావు ఆదివారం ప్రత్యేక దివ్య బలి పూజలు నిర్వహించారు. చారిత్రాత్మక వరంగల్ నగరానికి వారు వచ్చిన సందర్భంగా చీఫ్‌విప్ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఓరుగల్లు పీఠ కాపరి ఉడుమల బాలా, టీఆర్వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ జాన్సన్ పాల్గొన్నారు.

ఫొటో, వీడియో జర్నలిస్టులకు

కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ- హనుమకొండ



ఫొటో, వీడియో జర్నలిస్టులకు కంప్యూటర్ బహుకరణ కార్యక్రమం గ్రేటర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ఫొటో, వీడియో జర్నలిస్టులు తమ వత్తి నిర్వహణలో భాగంగా నిత్యం ఉరుకులు, పరుగులతో పని చేస్తారన్నారు. వారి కోసం ప్రెస్ క్లబ్ లో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అడిగిన వెంటనే స్పందించి కంప్యూటర్ ను బహూకరించిన ఎన్ఆర్ఐ తారా బండిరెడ్డి, వంశీరెడ్డి కి సహకరించిన తులసి పవార్ కు వేముల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ సహాయ కార్యదర్శులు పొడిచెట్టి విష్ణువర్ధన్, సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, ఈసీ మెంబర్లు నయీం, వేణుగోపాల్, ఫొటో, వీడియా జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంపెట వెంకటేశ్వర్లు, గొట్టే వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరి ప్రాణదానం

జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రక్తదానం మరొకరికి ప్రాణదానమని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుర్ర స్వామి ఫౌండేషన్ ద్వారా బుర్ర స్వామి స్మారకర్థం బుర్ర స్వామి ఫౌండేషన్ చైర్మన్ బుర్ర అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సూర్య ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం పట్ల సూర్య ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. రక్తదానం వలన అనుకోకుండా జరిగే ప్రమాద బాధితులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్తాన్ని అందించి కాపాడవచ్చు అని అన్నారు. సూర్య హాస్పిటల్ వ్యవస్థాపకులు కొత్తగట్టు శ్రీనివాస్ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆస్పత్రులను ప్రజలు ఎప్పుడూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూర్య హాస్పిటల్ ఇన్‌చార్జి పోడేటి భిక్షపతిగౌడ్ కూతురు ఆరాధ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్, బీఆర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు కొల రాజమల్లు గౌడ్, సూర్య ఆస్పత్రి ఇన్‌చార్జి పోడేటి బిక్షపతి గౌడ్, ఇన్‌చాచార్జి బుర్ర వినోద్ గౌడ్,పోలోజు చంటి, బుర్ర సాయి గౌడ్, డాక్టర్ అక్షయ్, బుర్ర రజినీకాంత్,బుర్ర కిరణ్,బుర్ర నాగరాజు,కోల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

కొత్త మెనూకు బడ్జెట్ ఇచ్చేదాకా పాత మెనూనే కొనసాగిస్తాం

సీఐటీయూ జిల్లా

కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



పెరిగిన ధరలతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అనేక అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కొత్త మెనూ మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, వెజిటేబుల్ బిర్యాని, వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించేదాకా పాత మెనూనే కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల రుజన్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పుడున్న బడ్జెట్‌లో పాత మెనూనే కొనసాగించడం ఆర్థికంగా కష్టంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో కొత్త మెనూని అమలు చేయడం సరికాదన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో దశలవారీగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో వేతనాల పెంపు చేశారని అన్నారు. వాటి అమలు కోసం జూలై 10,11,12 తేదీల్లో నిర్వహించిన టోకెన్ సమ్మె ఫలితంగా జూలై నుండి పెంచిన వేతనాలను అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారని అన్నారు. నాటి నుండి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని లేదంటే ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు మూడు, నాలుగు నెలలకు ఒకసారి కాకుండా ప్రతి నెల మొదటి వారంలోనే చెల్లించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కా రానికి ఎంఈఓ, డీఈఓలకు వినతి పత్రాలు ఇవ్వను న్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్ ధనలక్ష్మి, జిల్లా నాయకులు సుజాత, మమత, యాకమ్మ, ఉపేంద్ర, సరోజ, శైలజ, అరుణ, మైబు, లలిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎం రాధికకు

నవతెలంగాణ-వేలేరు



ఎర్రబెల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు మూల రాధిక జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వరంగల్, హన్మకొండ జిల్లాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపస్) ఎంపిక చేసింది. ఆదివారం గురుపూజోత్సవం సందర్భంగా పాఠశాలలో సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, భాస్కర యోగి, హన్మకొండ జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాధ టిపస్ రాష్ట్ర, జిల్లా బాధ్యుల సమక్షంలో రాధికకు అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాధికకు ఎంపీపీఎస్ ఎర్రబెల్లి ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు రాంచంద్రంకు సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మండలంలోని అక్కంపేట గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గుజ్జుల రాంచంద్రం (మ్యాథ్స్)ను ఆదివారం హన్మకొండ లోని ఏబీవీపీ భవన్‌లో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. ప్రభుత్వం అమలు చేసే కార్య క్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేసినందుకు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చిదురాల సుధాకర్, గోకి భాను ప్రసాద్, తదితర ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బతుకమ్మతల్లి బిడ్డలకు స్వర్ణ నంది పురస్కారాలు

నవతెలంగాణ-పర్వతగిరి

బతుకమ్మ తల్లి జన్మస్థలమైన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన రంగస్థల కళాకారులు వడ్లకొండ సతీష్ కుమార్, దామెర కళ్యాణ్ కుమార్, గుర్రం యాదగిరి, గౌరారపు యుగంధర్, గౌరారపు రాజకుమార్, మట్టపల్లి చిన్న మాధవరావు, మిట్టపల్లి సంపత్, చిందు యక్షగాన కళా కారుడు గడ్డం యాకయ్యలకు స్వర్ణ నంది పురస్కారాలకు ఎంపికయ్యారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ సేవా రంగాల్లో ఉన్న తెలుగు నిష్ణాతులతో పాటు వారిని ఎంపిక చేశారు, మూడు దశాబ్దాలుగా కళారంగంలో కళాకారులుగా సేవలు అందిస్తున్నందుకు ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్ శాంతి క్రిష్ణ సేవా సమితి వారు గుర్తించి ఈ పురస్కారాలు అందజేస్తున్నారని సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శాంతి క్రిష్ణ ఆచార్య ప్రకటనలో తెలిపారు.

అంతర్జాతీయస్థాయి ప్రతిష్టా త్మక గౌరవ పురస్కారాలు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది మహోత్సవాలను పురస్కరించుకొని శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి 38వ వార్షిక వసంతోత్సవాలు, 1018వ కళామహోత్సవం, అంతర్జాతీయ తెలుగు స్వర్ణ నంది పురస్కారాలపేర ఆగస్టు 2వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతి వేదికపై మంత్రులు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు

ఎమ్మెల్యే సీతక్కను కలిసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



నవతెలంగాణ - ములుగు

అమెరికాలో తానా సభలకు వెళ్ళి తిరిగి వచ్చినములుగు ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క(అనసూయ)ను భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం క్యాంప్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుతోట చంద్రమౌళి, చాంద్ పాషా, బొక్క సత్తిరెడ్డి, గండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీని కలిసిన ఎస్ఐ అరుణ్‌కుమార్



నవతెలంగాణ-పలిమెల

భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ కరుణాకర్‌ను పలిమెల ఎస్ఐ అరుణ్‌కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీ సులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నేరస్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కార్డన్ సెర్చ్‌లు చేపడుతూ ప్రజ లతో మమేకమై ఉండాలని సూచించారు. యువత పెడదారి పట్టకుండా చూడాలని అన్నారు.



ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ మద్దతు

నవతెలంగాణ-రేగొండ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన సైకిల్ యాత్రకు ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి పసుల వినయ్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సంస్థల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహించడం వల్లే పేదవాడికి ఉన్నత విద్య అందడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. గురుకులాలకు ఎక్కడా పర్మినెంట్ బిల్డింగ్ లేదని అరకొర వసతులతో ఇరుకు గదులతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచట్లేదన్నారు. జిల్లా కేంద్రంలో బీఈడీ, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాత్ర బృంద నాయకులు రాజు, స్మరణ్, సుమన్, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం, జెడ్పీ చైర్మెన్ల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో మైనారిటీల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జెడ్పి చైర్మన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణి రాకేష్ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలోని బీసీలకు అందిస్తున్న రుణాల తరహాలోనే మైనారిటీలకూ రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పూర్తి సబ్సిడీతో అందచేయాలన్న సీఎం నిర్ణయం మేరకు పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. మహాదేవపూర్ మండల మండల మైనారిటీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మణిపూర్ దుండగులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

నవతెలంగాణ-మంగపేట


మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై హింసించి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గొప్ప సమ్మారావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. మణిపూర్ మహిళలపై అఘాత్యాలు చేసి హత్య చేసిన దోషులు ఎంటివారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించి మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకోల్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీలు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద 17 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించి నిరసననలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పోడెం సమ్మయ్య, జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గుండం పురుషోత్తం, శ్రీరాముల సతీష్, ఉపాధ్యాయులు మోడెం హన్మంతరావు, తల్లడి నాగేశ్వరరావు, టి.నాగమ్మ, డి.విజయ, కె.దీపిక, అస్మా బేగం, కె.నాగభూషణంలు పాల్గొన్నారు.

కమలాపురంలో బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని కమలాపురం బీఎంఎస్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ జెండా ఎగురవేసి పదవి విరమణ పొందిన కార్మికులు సుదర్శన్, ఎడ్లన్న, చలపతిరావు, సీనియర్ నాయకులు పాకనాటి వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగంపెల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు బొనగాని యాదగిరి, పర్వతాల యాదగిరి, గుర్రం శ్రీను, సుందర్ రావు, మార్యం డేయులు, గోగుల రాంబాబు, వెంకటమల్లు, చేలుమల శ్రీనివాసు, రాములు, రమణమూర్తి, సిద్దిరెడ్డి, గూడ యాదగిరి, గుండు సుధాకర్, దయాకర్, భాస్కర్, బుచ్చిరెడ్డి, బలిజ రాజేందర్ లు పాల్గొన్నారు



మేడిగడ్డను జిల్లా నూతన ఎస్పీ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌ని ఆదివారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ కరుణాకర్ సందర్శించారు. వర్షాకాలంలో గోదావరి పరివాక ప్రాంతంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ కాటారం సిఐలు టి కిరణ్‌కుమార్, రంజిత్ రావు, మహాదేవపూర్ కాళేశ్వరం పలిమెల ఎస్సైలు రాజ్‌కుమార్, లక్ష్మణరావు, భవాని సేన, అరుణ్ కుమార్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఒరగబెట్టిందేమీ లేదు

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ -ములుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో జర్నలిస్టులకు ఏమి ఒరుగపెట్టలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు డిఎల్ఆర్ గార్డెన్‌లో జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ములుగు జిల్లా మహా సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ అనునిత్యం జర్నలిస్టులు పని చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ



వస్తే బతుకులు మారుతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ మోసం చేశాడన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో ఉన్న జర్నలిస్టు సమస్యలు ములుగు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ఇంటి స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టించే భాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు సంఘం నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, సర్పంచ్ సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనమిచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ముందు చేపట్టిన జీపీ కార్మికుల నిరవధిక సమ్మెకు ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీతక్కకు అందజేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. చాలీచాలని జీవితాలతోనే జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. విధి నిర్వహణలో పంచాయతీ కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ప్రకటించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న హరిత హెూటల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, ఎంపీటీసీలు నాలి సుమలత రమేష్, జయమ్మ, పాక కాంత, యూత్ అధ్యక్షులు కోడి సతీష్, మాజీ సర్పంచ్ ముజాఫర్, సింగిల్ విండో డైరెక్టర్లు భాషబోయిన రమేష్,



యాషాడ మల్లయ్య, యానాల సిద్ది రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఊరట్టం గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటే నర్సింలు కుమారుడి దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

మహాదేవపూర్ : మండలంలో జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 18వ రోజు కొనసాగింది. జీపీ కార్మికుల సంఘం యూనియన్ అధ్యక్షులు కేసర్ సింగ్, గౌరవ అధ్యక్షులు రాజమౌళి, జేఏసీ మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, ఐదు మండలాల ఇన్చార్జి రాజబాబు పాల్గొన్నారు.

గణపురం : తమ సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 18వ రోజుకు చేరుకుంది. సంఘం మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్పాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్.



మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం.

రేగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 18 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ పసుల వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం వారు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి వారితో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పంప్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలలో కవులకు ప్రత్యేక స్థానం కల్పించాలి

కోటగుళ్లలో జిల్లా కవుల ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-గణపురం

గణపురం ప్రభుత్వ కార్యక్రమాలలో కవులకు ప్రత్యేక స్థానం కల్పించాలని జిల్లాలోని సీనియర్ కవులు కళాకారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం ఆదివారం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో జిల్లాలోని కవులు కళాకారులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం కోటగుళ్ళు కేంద్రంగా జిల్లా సాహిత్య విశ్లేషణ సమకాలిన



అంశాలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న కవులు రచయితల విస్తతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సాహితీకళా భవన్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తింపు కవులకు రచయితలకు ఉండాలని సభ తీర్మానించింది. జయశంకర్ జిల్లా తెలుగు భాషా వృత్పత్తికి నాంది అయిన కాళేశ్వరం, కోటగుల్లు పుణ్యక్షేత్రాలు ప్రాధాన్యం కలిగి సాహిత్య చరిత్ర కలిగిన, ప్రసిద్ధమైన పద్య కవులు,రచయితలు సాహితీ వేత్తలు ఉన్న ఈ జిల్లాలో సినీ గేయ రచయిత చంద్రబోస్ సినీ రంగంలో పనిచేస్తున్న రాజమహి మిట్టపల్లి సురేందర్ దామోదర్ తదితరుల ప్రతిభను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మయ్య. కళ్లెపు రాజేశ్వరరావు రాయపాటి రామలింగయ్య, మేదరి సునీల్, బూర్ల రత్నాకర్, గడ్డం రమేష్ చంద్ర, బానోతు రాజునాయక్, వెన్నంపల్లి మహేష్, పుల్లూరు నాగేశ్వర్, తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్, తాల్లపల్లి యాదగిరి గౌడ్, పంతకాని మల్లికార్జున, దాసరపు ప్రభాకర్, నిమ్మల విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణం

సీపీయూఎస్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మతోన్మాద వ్యక్తుల ఉన్మాద చర్య అత్యంత దారుణమైన ఘటన మరణకాండ అని దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య కార్యదర్శి దారకొండ శంకర్ అన్నారు. ఆదివారం సిపియూఎస్ఐ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు జాడి ఘట్టన్న అధ్యక్షత ఏర్పాటుచేసిన సమావేశంలో దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య కార్యదర్శి దారకొండ శంకర్ పాల్గొని మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమని అన్నారు. హిందూ మతోన్మాదులు అత్యంత గ్గాతక చర్యకు పాల్పడ్డ కాషాయపు కిరాతకులు హత్యాచారం హత్యలు స్త్రీలను నగ్నంగా ఊరేగిస్తూ చేసిన సామూహిక హత్యాకాండ దారుణం అని



అన్నారు. ఏజెన్సీ ఆదివాసీలపై పాత బస్తీలో ముస్లింలపై, గ్రామీణ ప్రాంతాల్లో దళిత బహు జనులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం పట్ల ప్రజలు ఆలోచించారని పేర్కొన్నారు మణిపూర్‌లో జరిగిన సంఘటనను ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలను వివస్త్రను చేసి నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత్ బచావో అనే నినాదంతో మణిపూర్ రాష్ట్రంలో రెండు నెలల పైబడి కుకీలు మేటీల వర్గాల మధ్య అనేక ఘర్షణలు హత్యలు హత్యాచారాలు చెలరేగుతున్నప్పటికీ స్పందించక పోవడం దారుణమన్నారు. పాలకులు మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తూ అమాయకుల ప్రాణాలను హరించి వేస్తున్నారని అన్నారు. ఘటనలో దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ సైనికుని భార్య స్వతంత్ర సమరయోధుని భార్య లను రక్షించుకోలేకపోయారని, ఇలాంటి ప్రభుత్వాలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అక్కడ ఉన్న పాలకవర్గ పార్టీలు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు పెరుమల్ల నవీన్, బాలన్న, దండు గణేష్ మల్లక్క, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మోతే కరుణాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు నగరంపల్లి గ్రామానికి చెందిన వంగ ధనంజయ్ రూ.32,500 భూక్య శిరీష కు రూ.27,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఈడబోయిన సంతోష్, నాయకులు మాదాడి నారాయణరెడ్డి,ఆవుల రవి, తొట్ల రాజగోళ్ళ, వావిలాల మొగిలి, భాషవేణి బాలరాజు, ఈడబోయిన దేవేందర్, అజ్మీర్ రాజు, అజ్మీర సీతారాం మంగరాజు భూక్య రమేష్ తిరుపతి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ బ్యారేజీ 75గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 75 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 503450క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 75 గేట్లు తెరిచి అదేస్థాయిలో 503450 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 95.20 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 111001 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66గేట్లకు గాను 4 గేట్లు ఎత్తి 3335 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకలను సంతరించుకున్నాయి.



దేశ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని బెగ్లూర్, రాపల్లికోట లోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్ధనా మందిరాల్లో ఆదివారం పాస్టర్స్ జోసెఫ్, ప్రకాష్ , సురేష్ ఆధ్వర్యంలో దేశ క్షేమం, మణిపూర్ రాష్ట్ర క్షేమం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగే అలర్లను కట్టడి చేసి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఆకాంక్షించారు. రెండు గ్రామాల సంఘ సభ్యులు, ప్రేయర్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు



ఐజేయూ జిల్లా సహాయకార్యదర్శిగా నిమ్మగడ్డ

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శిగా మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నిమ్మగడ్డ శ్రీనివాస్ నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు షఫీ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన సంఘం జిల్లా ప్రధమ మహాసభలో నియామకాన్ని రాష్ట్ర నాయకుల సమక్షంలో ప్రకటించి సన్మానించినట్లు తెలిపారు. నిమ్మగడ్డ శ్రీనివాస్ నియామకం పట్ల మండల పాత్రికేయులు హర్షం ప్రకటించారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

జీఎంఆర్ఎం జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని యువతి యువకులకు ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిఎంఆర్ఎం జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లైసెన్సు లేక రోడ్ల మీద నిల్చోనే పరిస్థితికి స్వస్తి పలికి ఎమ్మెల్యే రమణారెడ్డి మీకు లైసెన్సు అందిస్తున్నారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్ర యువనేత, మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో ఉదయం 9.30గంటలకు ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే భూపాలపల్లి, ఘనపురం, రేగొండ, శాయంపేట మండలాల్లో ఎంతో మంది యువతకు డ్రైవింగ్ నేర్పించి, అర్హులైన అందరికి తమ డ్రైవింగ్ లైసెన్సు లు ఇప్పించామన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు పలు సామాజిక సేవ కార్యక్రమాలు అందిస్తూ



బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో ఉన్న దాదాపు 2000 పైచిలుకు మంది నిరుద్యోగ యువతకు కార్పొరేట్ స్థాయిలో కోచింగ్ అందించి ఉద్యోగ అవకాశాలకు మార్గాలను చూపించి నట్లు వివరించారు. జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు వైద్య నిమిత్తం వస్తున్న ప్రతి ఒక్కరికి మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించి రోగి తరపున బంధువులకు అన్నదాతగా నిలిచారని అన్నారు. వికలాంగులకు ట్రస్ట్ ద్వారా ఉచితంగా సైకిళ్లను, మోటార్ సైకిళ్లను అందించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. యువత ట్రస్టు ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి జోరుక సదయ్య, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, బిఆర్ ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,రాములు, బాపురావు, రవి, రమేష్, కుమార్ శ్రీధర్, శ్రీనివాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాం వద్ద ఎమ్మెల్యే అరూరి పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి
మండలంలోని రావూరు చెక్ డ్యామ్ మత్తడి పోస్తుండడంతో మత్తడి వద్ద బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆది వారం స్థానిక సర్పంచ్ బండి సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఈఏడాది పంటలు బాగా పండాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్య క్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ నాయకులు బండి సాయిలు, వెంకటేశ్వర్ రావు, అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ కేంద్రాన్ని సందర్శించిన పెద్ది స్వప్న



నవతెలంగాణ-నెక్కొండ
మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటీవల ప్రారంభించిన ఉచితకుట్టు మిషన్ కేంద్రాన్ని ఆదివారం జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నైపుణ్యత పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పిటిసి సరోజనహరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘాన్ని సూరయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, సురేష్, తాటిపల్లి శివ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం రక్తదాన శిబిరం



నవతెలంగాణ-హనుమకొండ
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి సహాయార్థం ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ సమావేశ మందిరంలో అమెరికాలో స్థిర పడిన వరంగల్ వాస్తవ్యులు వంశీ బండిరెడ్డి కూతురు తారా బండిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా తార బండిరెడ్డి మాట్లాడుతూ తన మిత్రురాలు తలసేమియా వ్యాధితో బాధపడుతూ రక్తం అవసరం ఉన్న పుడు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన తను తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తం సేకరించి వారికి అందించాలనే ఉద్దేశంతో అమెరికా నుండి హన్మకొండకు వచ్చి తులసీపవర్ సహాయంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ నుండి పొట్లపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పుల్లూరి వేణుగోపాల్, పెద్ది వెంకటనారాయణగౌడ్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సంగెం
మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న విద్యాలయం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మచ్చిక వెంకటేశ్వర్లు వరంగల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి నియామక పత్రాన్ని వరంగల్ లోని విస్డమ్ జూనియర్ కళాశాలలో ఆదివారం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించాడు. అనంతరం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా బాధ్యులు కాసం చంద్రారెడ్డి, రమేష్‌రావు, గోపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, కమలాకర్‌రావు, భూపాల్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, మండల జోన్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవీ ఇచ్చినందుకు జిల్లా బాధ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో ట్రస్మాకు తనవంతు సేవలు అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట మండల జోన్ కార్యదర్శి హరి, కోశాధికారి సురేష్, వర్ధన్నపేట మండల జోన్ సలహాదారుడు వెంకన్న, స్పోర్ట్స్ కన్వీనర్ గిరి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విజేందర్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నడికూడ
మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా శాఖ గురుపూజోత్సవం(వ్యాసపౌర్ణమి)సందర్భంగా ఏబీవీపీ కార్యాలయం హన్మకొండలో ఆదివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఏవీఎన్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా విజేందర్ మాట్లాడుతూ నాకు ఈఅవార్డు ఇచ్చిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా శాఖ వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డు నాకు మరింత బాధ్యతను సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈసందర్భంగా విజేందర్‌కి మండల విద్యాశాఖ అధికారిని రమాదేవి, స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు నిగ్గుల శ్రీదేవి, గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నందికొండ సుగుణ, నడికూడ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అమ్మ హారిక, అంగన్‌వాడీ టీచర్‌లు బీముడి లక్ష్మి నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, బాబురావు, పర్షవేణి జ్యోతి అందరూ అభినందనలు తెలిపారు.



బాలాజీనగర్ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలి

సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ
గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని లేనిపక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీఐ(ఎం) కాశీబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి.బషీర్ హెచ్చరించారు. బాలాజీనగర్ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎరియా కార్యదర్శి ఎండీ. బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆసియా ఖండంలో నే అతిపెద్ద మార్కెట్ గా పేరున్న ఏనుమాముల మార్కెట్‌కు వేల వాహనాలు వస్తూ పోతుంటాయని మార్గమధ్యలో ఉన్న బాలాజీనగర్ జంక్షన్ పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు జంక్షన్ అభివృద్ధి జరగడం లేదన్నారు. వర్షాకాలానికి నీరు నిలిచి జంక్షన్‌లో గుంతలు ఏర్పడి వవానదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిటీ, స్మార్ట్‌సిటీ అని గొప్పలు చెప్పుకొని డబ్బా కొట్టుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. స్థానిక సమస్యలను, జెంక్షన్‌ను అభివృద్ధి చేయకపోతే కార్పొరేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శులు దిడ్డి సుమన్, జన్ను సురేష్, ఎన్నపూస రమేష్, వట్టి కల్పన, సిఐటియు జిల్లా నాయ కులు దామెర రమేష్, కమిటీ సభ్యులు, నాగ లక్ష్మి, పార్జాన, పర్వీన్, నరేష్, ఎండీ పాష, మంజుల, రజిత హసిన, సదానందం, పాషా, రాణీ, పరం జ్యోతి, శ్యామల, ఉమాదేవి, సతీష్, శైలజ, సుజాత రమ్య, లావణ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట
తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈవేడుకలను జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవేడుకలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని పిహెచ్‌సి ఆవరణలో మొక్కలు నాటుతారని, కేక్‌కట్ చేసి రోగులకు పండ్ల పంపిణీ చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ
ఆరోగ్య తెలంగాణ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ అనారోగ్యం బారినపడి ఇబ్బంది పడుతున్నటువంటి వారికి వారి వైద్య ఖర్చులు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తుందని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 14 మందికి రూ.11,03,500 చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం పాలైన అభాగ్యులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, బడ్జెట్‌లో కొన్ని వేయిల కోట్ల రూపాయలను వైద్యానికి, వైద్య సేవలకు ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని, సీఎం కేసీఆర్ అని అన్నారు. ఆపదకాలంలో ఉన్న నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమయంలోనైనా క్యాంపు కార్యాలయానికి కాని, స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే తన దృష్టికి తీసుకు వసారన్నారు. నేరుగా నా దృష్టికి తీసుకువచ్చిన వాళ్ళ సమస్యలు పరిష్కరించేందుకు ఒక అన్నగా అండగా ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-చెన్నారావుపేట
రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని ఈ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెన్నారావుపేట నంబర్‌వన్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డివిజన్ జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు .అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని, పేదలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన ఏ పథకమైన పేదరికమే ప్రమాణంగా చేసుకుని, రాజకీయాలకతీతంగా రూపొందించినవేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి విధేయతతో నమ్మకంతో పార్టీకి సేవ చేయాలన్నారు. నేను వ్యక్తిగతంగా సహాయసహకారాలు అందిస్తానని కార్యకర్తలు పార్టీకి వెన్నుముకలాగా బీఆర్ఎస్‌ను నమ్మి పార్టీలో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణా రెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య, మండల నాయకుడు సాధ్దు నర్సింగరావు, ఆకులపెల్లి అనిల్, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం పట్ల ఎంపీపీ ఆగ్రహం

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం
అభివృద్ధి పనులు జాప్యంపై
పలుశాఖల అధికారులపై ఎంపీపీ మండిపాటు



నవతెలంగాణ-వేలేరు
మండల అభివృద్ధి పనుల జాప్యంపై పలు శాఖల అధికారులపై ఎంపీపీ సమ్మిరెడ్డి మండిపడ్డారు. మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కోరారు. వేలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశంలో పలుశాఖల అధికారులు వారి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి పద్మ తమ ప్రగతి నివేదికను వినిపిస్తూ రైతులకు సకాలంలో పంట పెట్టుబడి సాయం, రైతుబంధు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించినట్లు తెలిపారు. పంటనష్టం డబ్బులు సైతం త్వరలో రైతులకు చెల్లిస్తామని పేర్కొన్నారు. అలాగే రైతులకు రైతు వేదికలలో ఏఈఓలు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. రైతులు వరి, పత్తి కాకుండా ఇతర పంటలపై కూడా దృష్టి సారించాలన్నారు. తోటల పెంపకంపై ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీపీ సమ్మిరెడ్డి మాట్లాడుతూ రైతు దినోత్సవ వేడుకలను విజయవంతం చేసినందుకు వ్యవసాయ అధికారులను ఎంపీపీ అభినందించారు. అనంతరం వేలేరు పిహెచ్‌సి పరిధిలో సబ్‌సెంటర్ల నిర్మాణంపై జాప్యం వహిస్తున్న వైద్యాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు కుంటలు ఆక్రమణకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. గ్రామాల్లో పాడుబడిన విద్యుత్తు స్తంభాలను మార్చడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అలాగే మండలంలోని పలుగ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సభ దృష్టికి పలువురు సర్పంచులు కోరగా ఆర్టీసీ అధికారులను బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించి మన ఊరు మనబడి పనుల్లో నాణ్యత లోపించిందని మండల విద్యాశాఖ అధికారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంపత్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, ఎంపీవో విమల, కోఆప్షన్ జానీ, ఎంపీటీసీలు జ్యోతి, సంధ్య, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గోదల రాజిరెడ్డి, గాదె ధర్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం మారాలి



మణిపూర్ ఘటన సిగ్గుచేటు
సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్

నవతెలంగాణ-మట్టెవాడ
ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ గత కొద్ది నెలలుగా మారణహోమం జరుగుతున్న అక్కడి బిజెపి పాలక పక్షం పట్టించుకోకపోవడం వల్లే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలను రక్షించలేని ప్రభుత్వం మారాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మారణ హోమంపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన గళాల పేరుతో ఆదివారం వరంగల్ లోని అర్బిఎ జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత 80 రోజులుగా మారణ హోమం జరుగుతున్నదనీ. వందల మంది ఆదివాసి తెగలు, ఇతర ప్రజలు హత్యలకు గురవుతున్నారన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతూ భారతావని సిగ్గుతో తలదించుకునే విధంగా జరుగుతున్న ఉదాంతంపై పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విద్వేష, మతోన్మాద విధ్వంసకర విధానాలకు మణిపూర్ మారణ హోమం ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. సైన్యం, పోలీసుల కళ్ళెదుటే ఇంతటి దారుణాలు జరుగుతుంటే అరికట్టలేని ఆరాష్ట్ర బిజెపి ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండడానికి అర్హత లేదని, బర్త్ రఫ్ చేసి శాంతిని నెలకొల్పేందుకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారాలకు పాల్పడిన బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలని సాగర్ డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనలో విఫలమైనందున ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేసి పదవీ నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కమిటీ కార్యదర్శి గణిపాక ఓదెలు, ఐద్వా మహిళా సంఘం ఏరియా కార్యదర్శి మాలోతు ప్రత్యుష, అధ్యక్షురాలు జ్యోతి ,కేవీపీఎస్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఉసిల్ల కుమార్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామసందీప్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, ఆవాజ్ కమిటీ ఏరియా కార్యదర్శి ఎస్డి అజ్జు, అతిక్, గిరిజన సంఘాల నాయకులు, బిల్డింగ్ కంస్ట్రాక్షన్ అధ్యక్షులు పెద్దరాజు రఘుపతి, సంపత్, ఆటో యూనియన్ కోశాధికారి శాగంటి ప్రభాకర్, చరణ్, దీప, కవిత, జిట్ట గణేష్, మంద కృష్ణంరాజు, సైదులు, పాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార వాణిజ్య రంగాల్లో రాణించాలి

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి
వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం భిక్షపతి



నవతెలంగాణ-వర్ధన్నపేట
స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామైక్య సంఘాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంతో వివిధరకాల వ్యాపారాలను స్థాపించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు ఆదివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గంగా వివోలోని మహాలక్ష్మి సంఘం సభ్యురాలు మోడం కవిత, ఏపీజీవీబీ ఇల్లంద శాఖ ఆర్థిక సహకారంతో సెర్ప్ ద్వారా పిఎంఎఫ్ఎంఈ (ఫుడ్ ప్రాసెసింగ్) పథకం ద్వారా ఏర్పాటుచేసిన నూతన కారం, పసుపు పిండి గిర్నిల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలతో ఆస్తుల కల్పనే ధ్యేయంగా వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ లో పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల ద్వారా 35 శాతం రాయితీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈసదవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి గొడిశాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి, సామాజికవేత్త మోడం కుమారస్వామి, డిఆర్డిఏ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, గంగ వివో అధ్యక్ష కార్యదర్శులు మౌనిక, నీరజ, అశ్విని మాజీ అధ్యక్షురాలు సఫియా, జనగాం మౌనిక, వివోఏలు ఆకుల స్రవంతి, తక్కలపెల్లి శోభ, పద్మ, మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సేవ చేసేందుకే....పదవులు ఆశించి కాదు

రిటైర్డ్ ఐపీఎస్ కెఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట
ఉద్యోగ నేపథ్యం వర్ధన్నపేట నుండే ప్రారంభం అవడం, రాజకీయ జీవితం ఇక్కడి నుండే కావడం సంతోషంగా ఉందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈనెల 30న నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లపూర్‌లో జరుగు బహిరంగ సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా జాయిన్ అవుతున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ నుండి పదివేల మందితో ర్యాలీగా బహిరంగ సభకు బయల్దేరుతామన్నారు.పార్టీ ఎవ్వరికి టికెట్ ఇచ్చినా కార్యకర్తగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్‌లో జాయిన్ అవుతున్న అంటే ప్రజాదరణ ఎక్కువగా వస్తుందన్నారు. నేను అంబేద్కర్‌వాదిని, ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. బలమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్న నియోజకవర్గం వర్ధన్నపేటలో త్వరలో జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సుధీర్ ,పట్టణ అధ్యక్షుడు కుమారస్వామి, కొండేటి బాలకృష్ణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, ఎర్ర ప్రేమ్‌రాజ్, చోటు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలివ్వాలి

అగస్టు 7న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633లో ఇండ్లు లేని నిరుపేదలు వామపక్షాల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, ఇండ్లులేని నిరుపేదలందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారులో గుడిసెలు వేసుకొని రెండు వందల రోజుల గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గుడిసె వాసులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మహిళలతో కలిసి మొక్కలను నాటారు. పండుగ వాతావరణం లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలు కనీసం ఉండడానికి ఇల్లు లేక లక్షల కుటుంబాలు అద్దెకు ఉంటూ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన డబ్బులతో కుటుంబాన్ని పోషించే ఆర్థిక స్థోమత లేక, ఇంటి కిరాయిలు కట్టలేక అవస్థలు పడుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో వామపక్షాలు రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాలు చేస్తూ ప్రభుత్వ భూములలో గుడిసెలు వేస్తున్నట్లు తెలిపారు. ఎర్ర జెండా నీడలో లక్షల మందికి ఆశ్రయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. పెద్దకోడెపాక రెవెన్యూ శివారులో సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటం చేసి నిరుపేదలకు ఆశ్రయాన్ని కల్పించే విధంగా పోరాటాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, లేనిఎడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల వైఫల్యంతో ఆగస్టు 7న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని పిలుపునిచ్చారు.

పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్

సీపీఐ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున, ఎన్నిసార్లు మందలించిన తమ పద్ధతి మార్చుకోనందున శాయంపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు మామిడి రాజమణి, ఆమె కుమారుడు రాజశేఖర్‌లను సీపీఐ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి ప్రకటించారు. ఇకనుండి వీరికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, పరకాల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, రమాదేవి, సుమన్, రమేష్‌లు పాల్గొన్నారు.

27న టీఎంకేఎంకేఎస్ ధర్నా



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ
సమ్మయ్యనగర్ టీఎంకేఎంకేఎస్ కమిటీ ఆధ్వర్యంలో జులై 27న జరిగే మత్స్య కారుల జిల్లా ధర్నా పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా సహాయ కార్యదర్శి మౌటం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో చేపలు అమ్ముకుంటున్న చోటనే రిటైల్ చేపల మార్కెట్‌లను నిర్మించాలన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క మత్స్యకారులకు 90శాతం సబ్సిడీతో అన్ని రకాల వాహనాలు, వత్తి పరికరాలు ఇవ్వాలన్నారు. దరఖాస్తు గడువు ఆగష్టు 20 వరకు పొడగించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ లో డీఎఫ్‌సీఎస్ ఎన్నికలలో ఎర్పటైన నూతన సొసైటిలకు ఓటు హక్కు కల్పించి, ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఉచిత చేప పిల్లలు వద్దు అని, మత్స్యసొసైటీ బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ.50కోట్లతో అంతర్జాతీయా ప్రమాణాలతో కూడిన చేపల ఎక్స్‌పర్ట్ కేంద్రాన్ని నిర్మించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో చేపల మార్కెట్ నిర్మించాలని పవన్ డిమాండ్ చేశారు. జూలై 27న మత్స్య కారుల జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని మత్స్య కారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ పిలుపునిస్తుందన్నారు. ఈపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎంకేఎంకేఎస్ నాయకులు నర్సయ్య, లత, సమ్మక్క, బైరి రాజ్ కుమార్, రవి, అనిల్ సాంబాలక్ష్మి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏసి రెసిడెన్సీ హోటల్, ఫంక్షన్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ-పర్వతగిరి
మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో నూత నంగా నిర్మించిన నక్షత్ర ఏసీ రెసిడెన్సీ, ఫంక్షన్‌హాల్ ను బీఆర్ఎస్ పార్టీ వరం గల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం ప్రారం భించారు. ఈకార్యక్ర మంలో మాజీ జడ్పీటిసిలు మేడిశెట్టి రాములు, పంతు లునాయక్, స్థానిక సర్పంచ్ మునుకుంట్ల యశోద, పర్వతగిరి సొసైటీ చైర్మన్‌లు మనోజ్ కుమార్, గొర్రె దేవేం దర్ నాయకులు బూర శ్యామ్, బండి సాయిలు, అఫ్జల్, కార్యకర్తలు, యాజ మాన్యం తదితరులు పాల్గొన్నారు.

కడియం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కునూరు గ్రామానికి చెందిన ఇల్లందల భీమయ్య కుమారుడు ఇల్లందల వంశీ మెడిసిన్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఇతనికి ఆర్థిక పరమైన ఇబ్బందుల వలన కాలేజీ ఫీజులు కట్టలేని పరిస్థితులలో ఉన్నాడు. మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వంశీ ఫీజు కోసం కడియం ఫౌండేషన్ ద్వారా ఆదివారం 50వేల రూపాయల ఆర్థిక సహాయం కడియం కావ్య కడియం దివ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు గాదెపాక అయోధ్య, కటం మల్లారెడ్డి, గడ్డం ధనుంజయ, ఇల్లందుల భీమయ్య, కడియం యువసేన నాయకుడు కలకోట్ల రాజు, చౌదర్పల్లి కుమార్, యాట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తాటి పోశయ్య ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బారాస రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ కుమార్ వారి గ్రామానికి వెళ్లి ఇల్లు పరిస్థితి చూసి భాదితుడు పోశయ్యని ఆదివారం పరామర్శించి ఐదు వేల రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, జిల్లా నాయకులు ఎంపీపీ జొన్నగాని హరిత సుదర్శన్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ సంపత్, వార్డ్ మెంబర్ కేశం రమేష్, నాయకులు కందారపు రవి, మంచినీళ్ల రాజు, సుధాకర్, సంపత్, సురేష్, రమేష్, ఉదయ్, వేణు, రాజు, అజయ్, హేమంత్, బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు కరవు

నేడు తొర్రూర్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జీపు జాత ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వం ఎర్పడి 9 సంవత్సరాలు అవుతున్నా విద్యారగ సమస్యలపై ఇచ్చిన హామీలను నరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, వాటిని నెరవేర్చలని ఈ నెల 24 నుండి 27 వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి పోరు జీపూ యాత్రను చేపట్టనున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, హాస్టల్లలో విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం లేదని, దీని వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లను పెంచుతున్న వాటికి సొంత భవనాలు ఉండడం లేదని, అద్దె భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, రాష్ట్రంలోని చాలా సంక్షేమ హాస్టల్లలో, గురుకులాలలో లక్షల మంది చదువుతున్న వారికి సన్నబియ్యం అందిస్తామని చెబుతున్న రీసైక్లింగ్ బియ్యాన్ని అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని చాలా ప్రభుత్వ పాఠశాల, గురుకులాలో, కేజీబీవీలలో సరిపడా ఉపాధ్యాయులులేక సరైన విద్యా అందడం లేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా ప్రారంభించిన మనఊరు-మన బడి పథకం నీరు గారి, కాంట్రాక్టర్ల పాలైందన్నారు. చాలా ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడత పనులు కూడా ఇప్పటి వరకు పూర్తి కాలేదని, చేసిన పనులు కూడా నాసిరకంగా ఉంటున్నాయని విమర్శలు వస్తున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్లలో సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 3800వేల కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉన్నాయని, ప్రభుత్వం ప్రవేట్, కార్పొరేట్ పాఠశాల, కళాశాలలో ఫీజుల నియంత్రణ చేయడంలో విఫలమైందన్నారు. చదువుతూ పోరాడు-చదువు కై పోరాడు నినాదంతో శాస్త్రీయ విద్యా కోసం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ జీపు జాత చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

జీపు జాత రూట్ మ్యాప్...

24న తొర్రూర్ పట్టణంలో ప్రారంభమై మాటేడు, దంతాలపల్లి, 25న నర్సింహులపేట, గుండంరాజుపల్లి మీదుగా చిన్నగూడుర్, 26న ఎల్లంపేట, మరిపెడ, అయ్యగారిపల్లి మీదు సిరోల్ మండలాలలో యాత్ర సాగుతుంది. 27న మెద్దులగూడెం మీదుగా కురవి మండలంలో యాత్ర సాగి,మహబూబాబాద్ యాత్ర ముగుస్తుంది.

సమస్యల పరిష్కారానికై జీపు యాత్ర : పట్ల మధు

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు

పేదవిద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు, సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలి, తొర్రూర్ పట్టణం కేంద్రంలో ప్రభుత్వ పీజీ కాలేజీని ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చెపట్టే యాత్రకు విద్యార్థులు పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని, అఖిలపక్ష పార్టీలు తమ మద్దతు తెలిపాలని కోరారు.

రోడ్డు ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



బొమ్మెర దుబ్బ తండా నుండి ఇప్పలకుంట చెరువు వరకు గల రోడ్డు ఆక్రమణదారులపై తగు చర్య తీసుకోవాలని లకావత్ యాకు డిమాండ్ చేశారు. మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీ వద్ద ఆదివారం వారు మాట్లాడుతూ గతంలో తండా నుండి ఈప్పలగుంట చెరువు వరకు గతంలో 18 ఫీట్ల పానాది ఉండేనని అన్నారు. గత సంవత్సరం గ్రామపంచాయతీ నిధులనుండి రెండు లక్షల రూపాయలతో 18 ఫీట్లు ఉన్న రోడ్డును 20 ఫీట్ల వరకు విస్తరించి రోడ్డు ఫార్మేషన్ చేశారన్నారు. రోడ్డు ప్రారంభం నుండి చివరి వరకు రోడ్డు పొడవునా పట్టాభూమి ఉన్నదని నా భూమి నష్టమవుతుందని అడ్డు తగలగా పోలీస్ స్టేషన్‌లో నాపై కేసు పెట్టి మరీ రోడ్డు తీసారని తెలిపారు. ప్రజల ఉపయోగ కొరకు ఉన్నందున నేను నాఆలోచనను ఉపసంహరించుకొని రోడ్డు తీయుటకు సహకరించానని అన్నారు. ఇదే సమయంలో అవతల వైపు ఉన్న రైతులు రోడ్డు సగానికి తగ్గించి పొలంలో కలుపుకున్నారని వాపోయారు. ప్రక్క రైతులు రోడ్డు ఆక్రమించారని గ్రామపంచాయతీకి తెలియజేసినను పట్టించుకోవడంలేదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

హరి ప్రసాద్, జీవన్‌కు అండగా ఉంటాం

మరిపెడ సీడీపీఓ శిరీష

'నవతెలంగాణ'కు స్పందన...



నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట మండలంలోని నరసింహపురం జీపీలాలీతండాకు చెందిన అనాథలైన హరి ప్రసాద్, జీవన్‌లను ఆదుకుంటామని మరిపెడ సిడిపిఓ శిరీష అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలిద్దరిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాల రక్షణ భవనంలోని చేర్పిస్తామని ఆమె అన్నారు. 'నవ తెలంగాణ' దినపత్రికలో అనాథ పిల్లలను ఆదుకోవాలనే శీర్షికతో వచ్చిన వార్తా కథనానికి స్పందించిన అధికారులు ఆదివారం లాలీ తండాలో అనాధ పిల్లలకు మండల వ్యవసాయ శాఖ అధికారులు ఏఈఓ రామకృష్ణ, కరిష్మామౌనిక, సర్పంచ్ మాదారి ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్ వాల్స్ ఏర్పాటు

'నవతెలంగాణ'కు స్పందన...

నవతెలంగాణ-గార్ల



'ప్రమాదాలు జరిగితేనే పూడ్చుతారా'..? అనే శీర్షికతో 'నవ తెలంగాణ' దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ఎట్టకేలకు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంటపై మ్యాన్ వాల్స్ ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రైల్వే, బస్సు స్టేషను, ప్రభుత్వ ఆస్పత్రి, పోలీస్ స్టేషనులకు వెళ్లే మార్గంలో మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న మురికి కాలువ పైపు గుంటపై సిమెంట్ రాడ్‌లతో మ్యాన్ వాల్స్‌ను ఏర్పాటు చేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుక వెళ్లిన 'నవతెలంగాణ' పత్రికకు, వెంటనే స్పందించి మ్యాన్ వాల్స్‌ను ఏర్పాటు చేసిన సర్పంచ్ బన్సీలాల్‌లకు వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి : సీపీఎం

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో మీసేవ ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆన్లైన్‌లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానిక బాణాపురంలోని ఐదవ వార్డులో డబల్ బెడ్ రూమ్ కోసము ఆన్లైన్ పేదలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాటి వసంత అధ్యక్షత వహించగా గోపి ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలో 30 వార్డులు ఉండగా... అందులో సుమారు 2500 కుటుంబాలు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం అప్లై చేసుకున్నారు. ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారందరికీ డబల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పాలనలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో నేటి వరకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా పట్టణంలో కాసు చేసుకున్న వారికి ఏ ఒక్కరికి ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పథకం గృహలక్ష్మి ద్వారా సొంత ఫ్లాట్ ఉంటే మూడు లక్షలు ఇస్తారని అన్నారు. తక్షణం సొంత ఫ్లాటు కలిగి ఉన్న వారికి గృహలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని దాని కోసం దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య శ్రీరాములు సుధాకర్ కాసు నిలమని మారపాక సుజాత, మమత, నరసింహులు, లక్ష్మి, కవిత, వాణి, సునీత, అపర్ణ, అంభవ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి









నవతెలంగాణ-బయ్యారం

గత 18 రోజులుగా రాష్ట్రంలోని జీపీ సిబ్బంది నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసిన చందంగా వ్యవహరిస్తున్నదని, పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికుల ధర్నా శిబిరాన్ని సందర్శించి ఆయన ప్రసంగించారు. బంగారు తెలంగాణలో వెట్టిచాకిరి చేసే కార్మికులుగా పంచాయతీ కార్మికులు కొనసాగుతున్నారని, నామమాత్రపు జీతానికి వెట్టిచాకిరి చేస్తున్న వీరిని పర్మినెంట్ చేసే దిశలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వీరికి కనీస వేతనాలు చెల్లించటం లేదని, గత20 ఏళ్లగా గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తుంటే వారిని శాశ్వత ఉద్యోగులుగా, కార్మికులుగా పరిగణించక పోవడం చట్ట విరుద్ధమైనది అని ఆయన అన్నారు. పంచాయతీ కార్మికులందరూ సంఘటితంగా పోరాడి తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు దృఢంగా నిలబడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా ఐఎఫ్టియు ముద్రించిన పోస్టర్, కరపత్రాలని ధర్నా శిబిరం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎడంపాక శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలగణపురం : జీపీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి18వ రోజు చేరుకుంది. మండలంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట 18వరోజు మోకాళ్లపై ఉండి నిరసన గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు.తక్కువ వేతనంతో జీవితం గడుపుతున్నా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు యాకుబ్,కార్మికులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : జీపీ కార్మికులు తమ సమస్యలకు న్యాయమైన పరిష్కారం కోరుతూ గత 18రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు, చెడు చూడవద్దు, చెడు వినవద్దు,చెడు మాట్లాడవద్దు అనే సూత్రాన్ని సూచించే మూడు కోతుల మాదిరిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందాలోజు రాజు, రావుల జగన్నాథం, చిరంజీవి, కొడేపాక శ్రీనివాస్, కాసాని పెద్దులు, రాజశేఖర్, కుంభం రాజు, దామెర రవి, అనిల్, నాగరాజు, సలీం, శ్రీను, బాలనర్సు పాల్గొన్నారు.

తొర్రూరు : జీపీ కార్మికులను చర్చలు అని పిలిచి అధికారులు లేరనే సాకుతోనే అవమానం చేసారని భారత కార్మిక సంఘాల సమాక్య జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి రవి అన్నారు. ఆదివారం 18వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె శిబిరం వద్ద ఒంటి కాలు పై నిలబడి, చెవిలో పువ్వుతో వినుతన నిరసనను గ్రామ పంచాయతీ సిబ్బంది తెలియజేశారు. కార్మిక వర్గం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అది బాధ్యతారాహిత్యమని కార్మికుల మనోభావాలు దెబ్బతీశాయని ఆయన ఆరోపించారు.కార్మికుల న్యాయమైన పోరాటాలకు పూర్తి మద్దతిమస్తామన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, దళిత ఉద్యోగుల సమాఖ్య నాయకులు మహంకాళి బుచ్చయ్య,, ప్రాసిన సోమారపు ఐలయ్య, జనసేన నాయకులు, బిఎస్పి నాయకులు సంఘీభావాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. గాదరబోయిన సంతోష్, పాడియా బీకు, రాజు, రామ్ రెడ్డి, యాకయ్య వెంకటమ్మ, లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా అధ్వర్యంలో ఘనంగా కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల



ప్రముఖ సంఘ సేవకురాలు,రాజ్య సభ సభ్యురాలు, రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళా కెప్టెన్ లక్ష్మీ సెహగల్ ఆశయ సాధనకు కోరకు మహిళలు నడుం బిగించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా డిమాండ్ చేశారు. కెప్టెన్ లక్ష్మీ సెహగల్ 11వ వర్ధంతిని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలవాల సత్యవతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కవితా మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ తన సోదరుడు సుభాష్ చంద్రబోస్‌తో పాటు అనేక ఉద్యమాలలో పాల్గొన్న సందర్భంలో బ్రిటిష్ పాలకులు అరెస్టు చేసి అనేక నిర్బంధాలు చేసిన వెనుకడుగు వేయని వీరవనిత అని అన్నారు. కెప్టెన్ లక్ష్మీ సెహగల్ సామాజిక ఉద్యమాలతో పాటు వైద్యురాలుగా మహిళలకు అనేక సేవలను అందించారని, తేయాకు తోటలలో పని చేస్తున్న మహిళలను లైంగికంగా గురి చేసినప్పుడు లక్ష్మీ సేహగల్ తేయాకు మహిళలను ఐక్య పరిచి వారికి చైతన్యవంతం కల్పించి దుండగులపై తిరుగుబాటు చేయించిన మహా యోధురాలు అని కొనియాడారు. లక్ష్మీ సెహగల్ పోరాట స్ఫూర్తితో మహిళలు లైంగిక వేధింపులు, దాడులు, అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా లక్ష్మీ సెహగల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు తాళ్లపల్లి రమా,సంగు ఉమా, కందుకూరి సుజాత, కమల, తెల్లగర్ల నాగమణి, కమల, స్వరూప పాల్గొన్నారు.

రహదారిపై వరి నాటు వేసి విన్నూత నిరసన

మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల కేంద్రంలోని రహదారి పై వర్షాల వల్ల రోడ్లపై ఉన్నటు వంటి గుంతలలో నీరు నిలుస్తుండగా వరి నాటు వేసి విన్నూత నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి శ్రీరామగిరి భద్ర తండాలో మృతి చెందిన కుటుంబాలను ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాద్ తొర్రూరు వెళ్లే ప్రధాన రహదారిపై పెద్ద గుంతలతో రోడ్డు దెబ్బతిని ఆ గుంతలలో నీరు నిలిచి ఏ గుంతలు ఏ వాన పడుతుందని తెలియని పరిస్థితి నెలకొన్నదన్నారు. రోడ్లు దెబ్బతినడంతో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ రోడ్డు వేయించానని ఆ రోజు నుండి ఈరోజు వరకు రోడ్డును బాగుచేద్దాం అన్నసోయి కూడా ఈ ప్రాంత ప్రజాప్రతిని లేకపోయిందన్నారు. తొమ్మిది ఏళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధి లేదని, అందుకు ఈ గుంతలే నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ బీఆర్ఎస్ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, మైనార్టీ నాయకులు మౌలానా, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్‌సెర్చ్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పాటిమీద తండా లక్ష్మీపురం గ్రామాలలో ఆదివారం ఉదయం గూడూరు ఎస్సై రాణా ప్రతాప్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో నల్ల బెల్లం, పట్టిక, గుడుంబా స్వాధీనం చేసుకుని బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అలాగే బెల్ట్ షాపుల్లో మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు ఒక ఫోర్ వీలర్లు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ దాడుల్లో గూడూరు ఎస్ఐ రానా ప్రతాప్, గంగారం ఎస్సై దిలీప్, కొత్తగూడా ఎస్సై నగేష్, ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు కడియం ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పేద కుటుంబాల్లో జన్మించి, ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థిక స్తోమత లేని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఆర్థిక సాయం అందించాలని కడియం ఫౌండేషన్ ను కోరగా, కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి వంతు సహాయంగా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదివారం నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి మనుమరాలు రాసమల్ల కృష్ణవేణి పాలిటెక్నిక్ డిప్లొమా చదువుకు, స్టేషన్ ఘనపూర్ మండలకేంద్రానికి చెందిన నీరటి ప్రభాకర్ కూతురు నీరటి సాయిశ్రీ, బీఎస్సి నర్సింగ్ చదువుకు, ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామానికి చెందిన గంగారపు సంజీవ కూతురు సురక్షిత యంబిబిఎస్ చదువుకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మారేపల్లి శ్యాం కుమార్ రెడ్డి, బూర్ల శంకర్, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు నీల గట్టయ్య కోతి రాములు, ఎర్రబెల్లి చేరాలు, ఎంపీటీసీ సాదం నర్సింహులు, సంపత్, లక్ష్మీ నారాయణ , భీమయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి గడ్డ పై బహుజన దండు

బీఎస్పీ 60రోజుల కార్యాచరణ ప్రకటన - జిలుకర రవికుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



బహుజనులందరిని ఐక్యం చేయడానికి పోరాటాల గడ్డ పాలకుర్తిలో బహుజన దండు వదిలేందుకు, 60 రోజుల కార్యాచరణ సిద్ధం చేశామని డీఎస్పి పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టే 60 రోజుల కార్యాచరణ పై ఆదివారం పాలకుర్తిలో బిఎస్పి నియోజకవర్గస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా చార్జి నిర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగళ్ళ సిద్దయ్యతో కలిసి రవికుమార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో నీలి జెండా ఎగరవేయడానికి బహుజనులను ఏకం చేస్తామని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని పిలుపునిచ్చారు. పోరాటల గడ్డ పాలకుర్తిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆధిపత్య పార్టీలు బహుజనులను మోసం చేసిన విషయం అందరికి తెలిసిందని, రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రతి ఒక్కరు బీఎస్పీని ఆదరిస్తున్నారని తెలిపారు. పాలకుర్తి గడ్డపై నీలిజెండా ఎగరవేయడానికి బీఎస్పీ కార్యకర్తలు రెట్టింపు స్థాయిలో పని చేయాలని సూచించారు. రాబోయే రోజులలో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆధిపత్య పార్టీలను తమ ఓటుతో ఓడించడానికి సమాయత్తమయ్యారని, వారికి తోడుగా త్వరలో పాలకుర్తి నియోజకవర్గం 60 రోజులు బీఎస్పీ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి పడమటింటి భాస్కర్, రాపాక శ్రీశైలం, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు దేవయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు యాసారపు ప్రవీణ్, పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఈదునూరి ప్రసాద్, కార్యదర్శి రాపాక అనిల్ కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షులు చెరిపెల్లి కుమార్, తొర్రూరు మండల అధ్యక్షులు సంపత్ కుమార్, రాయపర్తి మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, తొర్రూర్ మండల మహిళ కన్వీనర్ రాజేశ్వరి, దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, పెద్దవంగర్ రాంపాక కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీల గట్టయ్య, బూర్ల శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో మహాసభ రాష్ట్ర యువత కార్యదర్శి గోరంట్ల యాదగిరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులు విస్మరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర జనాభాలో 13.8 శాతం ఉన్నప్పటికీ రాజకీయ అవకాశాల్లో మాత్రం దూరంలో ఉన్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేవలం ఒక్కటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి మాత్రమే పరిమితం కావటం, 9 డిసిసిబి చైర్మన్లు, 32 జిల్లా పరిషత్ చైర్మన్లలో ఒక్కటి కూడా లేదని, 50 నామినేటెడ్ పోస్టులలో చివరి నిమిషంలో ఒక్క చైర్మన్ పదవి పిట్టల రవీందర్ ముదిరాజ్‌కు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ దక్కడంపై ఆందోళనకు గురిచేస్తుందన్నారు. జనాభాకు అనుగుణంగా తమకు అభ్యున్నతికి సహకరించాలన్నారు. జనాభాకు సమానంగా ఉన్న ఎస్సీ సోదరులకు 18 ఎమ్మెల్యే సీట్లు మూడు ఎంపీ సీట్లు రిజర్వ్ కాబడ్డాయనీ,మాకంటే తక్కువ సంఖ్యలో ఉన్న గిరిజన సోదరులకు 9 అసెంబ్లీ సీట్లు రెండు ఎంపీ సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని, రాజ్యాధికారం లేకుండా పోతే, ముదిరాజులు అంతరించిపోయే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ ముదిరాజులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తారని ఆశించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్, జిల్లా యువజన కార్యవర్గ సభ్యులు పిట్టల అనిల్, రేగుల రాకేష్, యూత్ వెల్ఫేర్ సొసైటి సభ్యులు దారం నాగరాజ్, పిట్టల రమేష్, నీల శివ లింగం, భూర్ల రాజశేఖర్, పిట్టల రాకేష్, శాగ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ అందోళన

నవతెలంగాణ-గార్ల



మండలంలోని రాంపురం చెక్ డాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపాదికన చేపట్టాలని మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ డిమాండ్ చేశారు.పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెక్ డ్యాం వరదలో నిల్చుని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆదివారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ లాల్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల పాలనలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని చెప్పిన అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక తెలంగాణ ఏర్పాడి పది సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణానికి నిధులు ఎందుకు మంజూరు చేయ లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలకు వర్షాకాలంలో వరదల కారణంగా దాదాపుగా మూడు నెలల పాటు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం పై ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనిదే ఓట్లు అడగమని చెప్పిన ఎంపి, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా రానున్న ఎన్నికలలో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. వరద నీటిలో అనేక మంది కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోతున్న పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణ,జి.వెంకటరెడ్డి, షంషాద్ బేగం,సుందర్, జగదీష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్థులకు సబ్సిడీ లోన్లు ఇవ్వాలి

మేరు సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేరు కులస్థులకు సబ్సిడీలోన్లు ఇవ్వాలని మేరు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ సోమ కోటేశ్వరరావు అన్నారు. మేరు సంఘం తెలంగాణ రాష్ట్రం (రి.నెం.1059/77) ఆదేశానుసారం ఆదివారం మండలంలో మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ సోమా కోటేశ్వరరావు మేరు, ఎన్నికల పరిశీలకులు, అడపా మల్లికార్జున్, అడ హక్ కమిటీ కో-కన్వీనర్ వెన్ను ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించి కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ మేరు కులస్థుల తమ కులవృత్తి అయిన టైలర్ పనిపై ఆధారపడి జీవిస్తున్నారని, నిరంతరం చేతితో వంపకాలు, ఖాజాలు, బటన్లు, ఉక్కులు వేస్తూ, దుస్తులను కుట్టే సందర్భంలో కండ్లు కనపడక, చూపులు మందగించి, తీవ్రమైన కండ్ల జబ్బులకు లోనవుతున్నారని, అందుకే 50 సంవత్సరాలు నిండిన మేరు కులస్థులకు ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విధంగానే ఆసరా పింఛన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడీమేడ్ దుస్తులు రావడం వల్ల పనులు లేక మేరు కులస్తులు పస్తులుంటున్నారని, ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్‌లలో యూనిఫామ్ కుట్టు టెండర్‌లను స్థానిక మేరు సంఘాలకే బేషరతుగా ఇవ్వాలని, అలాగే ప్రతి మేరు కుటుంబానికి ఉచితంగా జుకి, పెద్దమేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులస్తులను బీసీ-డి నుండి బీసీ-ఏలోనికి మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బయ్యారం మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. మండల మేరు సంఘం (2023-2026) నూతన కమిటీ మండల అధ్యక్షుడు గట్ల గణేష్ మేరు, ప్రధాన కార్యదర్శిగా వెన్ను వేణు, కోశాధికారిగా కీర్తి నాగయ్య, ఉపాధ్యక్షులుగా దొనకొండ రామనాథం, కీర్తి నరేష్, వెన్ను మోహన్, రామగిరి వెంకటేశ్వర్లు, సింగు రామనర్సయ్య, కార్యదర్శులు రామగిరి రవి, కీర్తి ఉదయ్, రామగిరి మహేష్, సింగు సిద్దార్థ, దికొండ దామోదర్, రామగిరి ఉపేందర్, నిర్వాహక కార్యదర్శులుగా కొత్తకొండ సంపత్, రామగిరి రమేష్, గట్ల రమేష్, రామగిరి సోమయ్యలను ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మేరు కులస్థులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇళ్లు... తప్పిన ప్రమాదం...

నవతెలంగాణ-గార్ల

ఇటివల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని కొలిమి కొట్టం బజార్‌కు చెందిన కంద్రాతి అన్నపూర్ణకు చెందిన పెంకుటిల్లు కూలీ పోయింది. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గోడలు నాని శనివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి సమయంలో ఒక్క సారిగా గోడ కూలీ తన భర్త సుబ్బారావు, నేను ప్రాణాపాయ స్థితి నుండి బయటపడినట్లు వాపోయింది.వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు ఇళ్లు కూలీన వృద్ధురాలు అన్నపూర్ణకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళంఅందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయానికి మండలంలోని రావూరు గ్రామ సర్పంచ్ బండి సంతోష్ కుమార్ ఆదివారం రూ.పదివేలను విరాళంగా మండల గౌడ సంఘం ప్రతినిధులకు అందజేశారు. అలాగే రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సిపిఓ దొమ్మాటి కొమురయ్య రూ.10116 రూపాయలు విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరు సారయ్య, ప్రధాన కార్యదర్శి తీగల వీరస్వామి, పర్వతగిరి గ్రామ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, డైరెక్టర్లు దొరికిన దయాకర్, కక్కర్ల ఏకాంబరం, ముంజ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
సోమవారం 24 జూలై 2023

ముస్లింలపట్ల కేసీఆర్‌కుఆర్ చిత్తశుద్ధి లేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

నిజంగా కెసిఆర్‌కు ముస్లింలపై చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మమ్మద్ ఫయాజ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 12 శాతం ముస్లింలకు రిజర్వేషన్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టారని, ఆజీవోను ముందుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ముస్లిం కుటుంబానికి బేషరతుగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలన్నారు. తెలంగాణలో రేషన్ కార్డు కలిగిన ప్రతి ముస్లిం సోదరులకు రాజకీయ పార్టీలకతీతంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ముస్లింల మీద ఆఖరి రోజులలో వరాల జల్లులు కురిపించడం ఎన్నికల స్టంటే అని దుయ్యబట్టారు.

బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలి

కాంగ్రెస్ ఎస్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారని అసత్య ఆరోపణలను బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలని వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముల్ల భాస్కర్ అన్నారు. గతంలో వార్డు మెంబర్‌కు టికెట్ ఆశించి బీఆర్ఎస్ రెబల్‌గా పోటీ చేసిన కాకర్ల ఎల్లయ్య, వార్డుసభ్యులు గా ఓడిపోయాన వాళ్ళు నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా గుర్తించకుండా సొంత పార్టీలోనే అసమ్మతి పెరగడంతో భయభ్రాంతులకు గురవుతున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులనే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ప్రచారం చేసి పార్టీలో చేరికల్ని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఏకాంగ్రెస్ కార్యకర్త కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా లేడని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అరూర్ రమేష్ సొంత పార్టీ నాయకులు వేరే పార్టీలోకి వెళ్లకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంకినేని దేవేందర్‌రావు, మదితే భిక్షపతి, ఎర్ర నారాయణ, రచమర్ల నర్సింహాచారి, చిదుముల్ల వెంకటేశ్వర్లు, సంకినేని కోరుమల్లు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో బిజెపికి షాక్

కాంగ్రెస్ లో చేరికలు



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి షాక్ తగిలింది. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో హంటర్ రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రస్తుత బిజెపి నాయకురాలు కత్తుల కవిత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో వారితోపాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బిజెపి కార్యకర్తలు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో వివిధ కారణాలతో కాంగ్రెస్ పార్టీని విడిచి ఇతర పార్టీలకు వెళ్లిన కాంగ్రెస్ నేతలకు తిరిగి సొంతగూటికి రావాలని జంగా రాఘవరెడ్డి పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, 63వ డివిజన్‌కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీరజాలి, వై.భాస్కర్, గాండ్ల స్రవంతి ఐదవ డివిజన్ అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, మధ్యల శోభారాణి, సత్యవరం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌కమిటీల నిర్మాణం తోనే గెలుపు సాధ్యం

నవతెలంగాణ-వర్ధన్నపేట

త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ కోరారు.వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ కార్యకర్తలు బూత్ కమిటీల నిర్మాణం బలంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఐక్యతతో ముందుకు సాగి ప్రజా సమస్యలపై దృష్టి సారించి నిత్యం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పార్టీ, ఇప్పటికే వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు చేయూత పేరుతో నాలుగు వేల పెన్షన్ హామీలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిర్రు బాబు, మండల సీనియర్ నాయకులు పోలసాని దేవేందర్‌రావు, గోలి రాజేష్ , బిర్రు చంద్రయ్య, మరిపట్ల బాబు, ఢిల్లీ అమృత రావు, బిర్రు కొమురయ్య ,యూత్ నాయకులు బిర్రు సాంబరాజు యూత్ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకై చలో హైదరాబాద్

ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ పల్లె ఉదయ మాదిగ



నవతెలంగాణ-వరంగల్

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మాదిగ ఉద్యోగులు అండగా నిలువాలని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇన్‌ఛార్జ్ పల్లె ఉదయ మాదిగ అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణంలో ఎంఈఎఫ్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్‌లో ఆగస్టు రెండవ వారంలో మాదిగల విశ్వరూప మహాస భను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో హనుమకొండ దయాకర్, జన్ను అనిల్, నక్కరాజు, కొమ్ముల చంద్రకాంత్ , జన్ను అఖిల్ , ఆరేపెల్లి అరవింద్, జన్ను కుమార్, ఇనగాల భాస్కర్, ఎర్ర నూకల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ లక్ష్మి సహెగల్ మహిళా లోకానికి ఆదర్శం : ఐద్వా



నవతెలంగాణ-మట్టెవాడ

స్వాతంత్ర పోరాట యోధురాలు, 5వ జాతీయ నిర్మాణ కర్త కామ్రేడ్ లక్ష్మి సహగల్ ఆశయాలు కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నళిగంటి రత్నమాల అన్నారు. ఆదివారం రఘునాథ్ భవన్ ఏసీరెడ్డి నగర్‌లోని రఘునాథ్‌భవన్‌లో 5వ జిల్లా ఉపాధ్యక్షురాలు రంగరాజు విజయ అధ్యక్షతన ఐద్వా లక్ష్మీ సహెగల్ 11వ వర్ధంతి సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆమె లక్ష్మి సహగల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈవర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు నల్ల రేణుక, టి.భవాని, అప్పాజీ వాణి, ఎస్. సునీత, ఎండి. ఆస్మా, రజిత, కవిత, మొరంభమ్మ, రాజేశ్వరి, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ హింస కారకులను కఠినంగా శిక్షించాలి









కళ్ళకు గంతలు కట్టుకొని
సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నిరసన
మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న
అత్యాచారాలు ఖండిస్తు నల్ల బ్యాడ్జీలతో ధర్నా

నవతెలంగాణ-మట్టెవాడ

భారతదేశ ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మహిళలను వివస్త్రను చేసి ఊరేగిస్తూ ఆపై అత్యాచారం చేసి అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలను రక్షించలేని బిజెపి ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కరీమాబాద్ ఎస్‌బీఐసెంటర్ వద్ద కళ్లకు నల్ల గుంతలు కట్టుకొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ మణిపూర్ లో మహిళలపై లైంగిక దాడి జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జరిగిన ఘటనకు ప్రధాన నరేంద్ర మోడీ క్షమాపణ కోరాలని ప్రజా సంఘాల నాయకుల తరుపున డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు గున్నాల ప్రభాకర్, ఎం.ఉపేందర్, ఐద్వా అధ్యక్షురాలు అప్పాజీ వాణి, ఎస్‌ఎఫ్ఐ సహాయ కార్యదర్శి అక్షిత, శృతి, ఎస్‌కే స్మైల్, యాకూబ్ పాషా, జుబేదా ఇస్మాయిల్, సురయ్య, మాషు, రెహమ, రవీందర్, మహబూబ్, మురళి, సదానందం, మల్లేష్, రాఘవరెడ్డి , ప్రజానాట్యమండలి సభ్యురాలు మాద రజిత, రతన్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండచౌరస్తా: దేశ వ్యాప్తంగా సభ్య సమాజం తలదించుకునేలా ముగ్గురు మహిళలను నగ్న ప్రదర్శన చేసి అత్యా చారానికి పాల్పడిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ నయీమ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు జరుగుతున్న సంఘటనలపై ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. గతంలో జరిగిన అనేక సంఘటనలపై కఠిన చర్యలు తీసుకోక పోవడంవల్ల మణిపూర్ లాంటి విచారకరమైన సంఘటనలు జరుగుతు న్నాయన్నారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నిందితులను ఉరి తీయాలని, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం, ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహలత, సంస్కృత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న, సీనియర్ నాయకురాలు పుష్ప, జన్ను సాంబయ్య, గాదె రాములు, వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శనిగరపు అనిత, లీగల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ సరిగోమ్ముల రంజిత్ కుమార్, త్రిసిటీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట:మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరిగిన గొడవలలో గిరిజన మహిళలను వివస్త్రం చేసి ఊరేగించి, అత్యాచారం చేసిన దుర్ఘటన భారత దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మణిపూర్ లో జరిగిన అల్లర్లను నిరసిస్తూ కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన ఘటన అమానుషమని, యావత్ భారత సమాజం తలదించుకునేలా అల్లరి మూకలు ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. ప్రతి పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలని, ఆ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, శాంతిని నెలకొల్పాలన్నారు. అదేవిధంగా బాధిత మహిళా కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, మండల నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, రఫీ, రాజేందర్, రాజు, చిరంజీవి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజు మణిపూర్ లో జరిగిన ఘటనపై ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఆదివాసీలు, మహిళలపై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ అనేకమంది ఆదివాసీల గృహాలు ధ్వంసం చేసి అడ్డు వచ్చిన వారిపై దాడులు కొనసాగించి హత్యలు కూడా చేసారు. మణిపూర్‌లో మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ దుర్మార్గమైన ఘటనపై జీఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ల చిన్న రాజు స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలంటూ కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళాగా రాష్ట్రపతి మాత్రం నేటి వరకు స్పందించలేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.

పర్వతగిరి:మణిపూర్‌లో మహిళలపై లైంగిక దాడి జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇంత జరుగుతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని వర్ధన్నపేట నియోజక వర్గం టి డి పి ఇంచార్జీ చాడ మరియా సురేఖ ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు.మణిపూర్ లో గిరిజన మహిళలపై జరిగిన నగ్నంగా ఊరేగింపు ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించడం మహిళల తండ్రి అడ్డుకోగా తండ్రి తల నరికి మహిళలను అత్యాచారం చేసి చంపడం రాక్షసతత్వమని వెంటనే అరెస్టు చేసి వెంటనే నిందితులను కఠినంగా శిక్ష విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పర్వతగిరి:మణిపూర్ రాష్ట్ర ప్రజలపై జరుగుతున్న హంతక దాడులకు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, సామాజిక కార్యకర్త గడ్డం ఉదయ్, పర్వతగిరి సిపిఐ కార్యదర్శి పర్వతాల ఎల్ల స్వామి, టిడిపి నాయకులు కట్ట వీరభద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాధాసి యాకూబ్, రైతు సంఘం ఎన్నమనేని వెంకటేశ్వరరావులు ఆదివారం డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు నెలల నుండి మణిపూర్ ఆదివాసి ప్రజలపై మైదాన ప్రాంత జాతికి చెందిన మైతి వర్గం వారు ఆదివాసి, కుకి, నాగ ప్రజలపై జరుగుతున్న దాడులకు హింసకాండకు మోడీ ప్రభుత్వమే సృష్టికర్త అని అన్నారు. కుకి తెగకు చెందిన మహిళలను వివస్త్రాలను చేసి అత్యాచారం హత్య చేయడం దేశంలో ఆదివాసి ప్రజలకు భద్రత లేదా అనడానికి మణిపూర్ లో జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఆదివాసి మహిళ గా ఉన్న రాష్ట్రపతి మణిపూర్ లో జరిగిన సంఘటనలపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మోడీ ఆదాని, అంబానీ కార్పొరేటు సంస్థలకు మణిపూర్ లో ఉన్న ఖనిజ సంపద, సహజ సంపదలను మోడీ అప్పగించి నాగ, కుకి జాతీ ఆదివాసి ప్రజలను అడవుల నుండి వెళ్లగొట్టడం కోసమే మైదాన ప్రాంత మైతి వర్గానికి చెందిన వారిని ఎస్టీ జాబితాలో చేర్చి హత్యలు, దాడులు మోడీ ప్రభుత్వం చేయిస్తుందన్నారు. రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్‌లో అటవీ ప్రాంత ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం ఆదివాసి హక్కులను కాల రాయడంలో భాగమే మణిపూర్ లోసంఘటనలు జరుగుతున్నాయన్నారు. అటవీ ప్రాంతాల అభివృద్ధి పేరుతో గిరిజనులను అడవి నుండి దూరం చేయడం కోసమే జరుగుతున్న మణిపూర్ విధ్వంసాన్ని దేశ ప్రజలు ఖండించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఎన్జీవోస్‌కాలనీ: మణిపూర్‌లో ని ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, హత్యాచారం చేసిన ఘటనను ఐద్వాగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ అన్నారు . ఇలా ఎన్ని సంఘటనలు జరిగినా కూడా పరిష్కరించక పోవటమే మీ దేశభక్తా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి కారణమైన నిందితులను కటినంగా శిక్షించాలని, ఈచర్యలకు సహకరించిన మణిపూర్ ముఖ్యమంత్రి. బిరెన్ సింగ్ ని వెంటనే బర్తరఫ్ చేయాలని ఐద్వా తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఇలాంటి సంఘటనలను అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. వారికి న్యాయం జరగనట్లయితే పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలోమండల అధ్యక్షురాలు రమాదేవి, మండల కమిటీ సభ్యురాళ్ళ అరుణ, అనితలు పాల్గొన్నారు.



అభివృద్ధికి నోచుకోని కాజీపేట

కాజిపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయిని

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట బస్టాండ్, జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి కలగానే మిగిలిపోయాయని, అభివృద్ధికి ఆమడ దూరంలో కాజీపేట ఉందని, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట విష్ణుపురి సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, మేకల ఉపేందర్, ఇప్ప శ్రీకాంత్, అరూరి సాంబయ్య, ఎంపీ రాజు, ఎంపీ సమత, నాగపురి లలిత, బుర్ర బాబురావు, ఫ్రాన్సిస్‌రెడ్డి, సంగాల ప్రశాంత్, వసంత రావు, మానస మధు, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పోగుల సంతోష్, క్రాంతి భరత్, కొండ శివ, గరిగే శివ, సమయ్య, రొమేష్, హలీం, అవినాష్, చంటి, రంగు సుధీర్, ఉప్పుల రవి, నాగపురి రాంకి, పూర్ణచందర్, రావుల నవీన్, మురళి, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే డైట్ చార్జీల పెంపు

నవతెలంగాణ-నర్సంపేట

గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం పెంచిందని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ఆదివారం ఎస్టీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేయగా సీఎం కేసీఆర్ డైట్ చార్జీలు పెంచడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొయ్యల మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులు ఉద్యమించాలి : మెపా

నవతెలంగాణ-ఆత్మకూర్

ముదిరాజ్ సంఘాలన్నీ ఐక్యంగా ఉండి 'మేమెంతో మాకంత' అనే నినాదంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ముదిరాజ్‌ల రిజర్వేషన్ ఫలాల కోసం ఉద్యమాలు చేయాలని, పార్టీలకతీతంగా ముదిరాజ్‌లందరూ ఐక్యం కావాలేని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల దేవేందర్ అధ్యక్షతన మండల మెపా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా విద్యా ఉద్యోగ, సాధికారత కోసం మెపా పనిచేస్తుందన్నారు.ఆత్మకూరు మండలం మెపా అధ్యక్షులుగా తక్కలపల్లి తిరుపతి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, గౌరవ సలహాదారులుగా పోలు రాజేష్, వీర్ల రాజు, ఉపాధ్యక్షులుగా బయ్య రవి కుమార్,మోటం సతీష్‌తో పాటు కమిటీ సభ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెపా నాయకులు పిట్టల రమేష్, తక్కల్ల నరేష్, కుక్కల శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేయిస్తా

నవతెలంగాణ-పలిమెల

పలిమెల గ్రామానికి చెందిన కాల్వపల్లి బుచ్చమ్మ-పోషయ్య ఇల్లు అకాల వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి వారి ఇంటికి వెళ్లి, వారి ఇల్లుని పరిశీలించి, ధైర్యంగా ఉండాలని చెప్పి, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద వారికి ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ రాజయ్య, మధుసూదన్‌రావు, బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి, బీఆర్ఎస్ పార్టీ కాటారం ఉపాధ్యక్షులు బాపు రెడ్డి, పంతంగి రాజయ్య, జయంత్, రాజగట్టు, రాజయ్య, రంజిత్, తడకల మురళి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లారెడ్డి, బొడ్డు ఆశయ్య, రమేష్, పులి గౌతమ్, బోడ తిరుపతి, రాజకుమార్, సాయిరెడ్డి, మల్లేష్‌యాదవ్, గోగుల రాజేష్, వేణు, రాజేశమ్‌రెడ్డి, కొండా రాము, శ్రీనివాస్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పలిమెల:పలిమెల మండలం పంకెన గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్‌గ్రామ పార్టీ అధ్యక్షుడు మోతె కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, వారు త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ రాజయ్య, మధుసూదన్‌రావు, బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి, బీఆర్ఎస్ పార్టీ కాటారం ఉపాధ్యక్షులు బాపురెడ్డి, పంతంగి రాజయ్య, జయంత్, రాజగట్టు, రాజయ్య, రంజిత్, తడకల మురళి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లా రెడ్డి, బొడ్డు ఆశయ్య, రమేష్, పులి గౌతమ్, బోడ తిరుపతి, రాజ్‌కుమార్, సాయిరెడ్డి, మల్లేష్‌యాదవ్, గోగుల రాజేష్, వేణు, రాజేశంరెడ్డి, కొండా రాము, శ్రీనివాస్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

ధాతృత్వం చాటుకున్న నాగుర్ల యువసేన

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా తాత్కాలిక దినసరి వేతనంతో స్వీపర్ గా పనిచేస్తున్న జంగిలి ఉపేంద్ర అనే ఒంటరి మహిళ ఇటీవల అనారోగ్యం పాలు కావడంతో ఆదుకునే వారు ఎవరు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న నాగుర్ల యువసేన నాయకులు మండల కేంద్రంలో ఉపేంద్ర ఇంటిని సందర్శించి నాగుర్ల యువసేన తరుపున ఆమహిళకు మేము మీకు తోడుంటామని మానసిక ధైర్యం కల్పించి ఆరోగ్యం మెరుగుపడడానికి అవసరమైన వైద్యం, మందులు బలవర్ధకమైన ఆహార ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. బాధల్లో భరోసానిచ్చే చేయి నాగుర్ల యువసేన రూపంలో రావడం ఆనందంగా ఉంది ఎవరు లేరు అనుకున్న నాకు గోరంత సహాయం కొండంత బలాన్ని ఇచ్చిందని ఉపేంద్ర తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు వరికెల కిషన్‌రావు, లోకేటి నగేష్, లోనే సతీష్, సురావు చిరంజీవి, గోనెల రమేష్, జంగిలి ఎల్లయ్య, తాళ్ల సంపత్, తాళ్ల వంశీ, నారాగాని రఘుపతి, కిన్నెర కేశవ్, కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.



అత్యధిక సభ్యత్వం కలిగిన ట్రేడ్ యూనియన్‌గా బీఎంఎస్

నవతెలంగాణ-శాయంపేట

భారతీయ మజ్దూర్ సంఘ్ అత్యధిక సభ్యత్వం కలిగిన ట్రేడ్ యూనియన్‌గా గుర్తింపు పొందిందని బీఎంఎస్ తాపీమేస్త్రి సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన ఓదేలు అన్నారు. బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన ఓదెలు ట్రేడ్ యూనియన్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీఎంఎస్ సీనియర్ నాయకుడు అడగాని జనార్దన్‌రావు మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జులై 23,1955 భూపాల్ పట్టణంలో 35 మందితో స్థాపించినారని గుర్తు చేశారు. నేటికీ దేశంలో నెంబర్‌వన్ స్థానంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ట్రేడ్ యూనియన్‌గా నిలిచిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు భిక్షపతి, రాజు, పల్లెబోయిన రమేష్, బత్తిని కుమారస్వామి, శ్రీనివాస్, నాగులగాని వీరన్న, శేఖర్, రామస్వామిలు పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఐనవోలు

మండల నూతన ఎస్సైగా వంగల నవీన్‌కుమార్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మండల నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు దుంపెల్లి కొమురయ్య, ఎస్టిసెల్ అధ్యక్షులు పల్లకొండ సురేష్, యూత్ అధ్యక్షులు మారుపట్ల నరేష్, మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ అలీ, సోషల్ మీడియా అధ్యక్షులు గూబ అరుణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సింగారపు రాజు, చింత అశోక్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సై దేవేందర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ- శాయంపేట

శాయంపేట ఎస్సైగా విధుల్లో చేరిన డి.దేవేందర్‌ను కాంగ్రెస్, బిజెపి మండల నాయకులు ఆదివారం వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, రవీందర్, సతీష్, రాజు, రఫీ, రాజేందర్, శంకర్, కుమారస్వామి, ప్రపంచరెడ్డి, విష్ణు, బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, మండల కోశాధికారి కుక్కల మహేష్, బూత్ అధ్యక్షులు మేకల సుమన్, కోమటి రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఎస్సీ ఎస్టీ, ఎస్టి సన్న చిన్న కారు రైతులు పండ్ల తోటల పెంపకానికి ఈ నెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆదివారం వర్ధన్నపేట డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ సుస్మిత తెలిపారు. ఈజీఎస్ పథకం కింద జాబ్ కార్డు ఉన్న రైతులు అర్హులని చెప్పారు.

రామన్నగూడెంలో దళిత బంధు పథకం ఏ ఒక్కరికి రాకపోయే..?

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న



నవతెలంగాణ-నరసింహులపేట

రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వం ఫలాలు ఏ ఒక్కరికి దక్కకపోవడం చాలా బాధాకరం. అర్హులైన టువంటి దళితులకు దళితబంధు కింద సీఎం కేసీఆర్ 10 లక్షల సహాయం అందిస్తున్నారు. అన్ని గ్రామాల లో కనీసం ఒక్కరికి లేదా ఇద్దరికీ అయినా దళిత బంధు వచ్చాయి అని దళితులు గ్రామ సర్పంచ్‌ని అడగగా మన దగ్గర ఇంకా రాలేదు వచ్చినప్పుడు చెప్తాను అని అంటున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామన్నగూడెం గ్రామంలో మాత్రం ఏ ఒక్కరికి కూడా రాకపోవడం వల్ల దళితులు నిరాశ చెందారు. కనీసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా రాలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అర్హులైన అటువంటి దళితులకు దళిత బంధు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుండాగని వెంకన్న డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1990-91 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పూర్వం విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో ఆత్మీయంగా కలుసుకుని చిన్నాటి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. ఎక్కడేక్కడో స్థిరపడి చిన్నాటి మిత్రులను, గురువులను కలుసుకోవడానికి పాఠశాలను వేధికగా చేసుకున్నారు. గురువులను సన్మానం చేశారు. ఒకరినొకరు పలకరించుకుంటా ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వం విద్యార్థులు మల్లేశం, మురళి, వీరయ్య, పోరెడ్డి మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, సాయి మల్లయ్య, వీరసాయి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

డైట్ ఛార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-నర్మెట్ట

డైట్ ఛార్జీలకు సంబంధించిన అంశంపై గతంలో మంత్రి హరీష్ రావు సబ్ కమిటీ పంపిన ప్రతిపాదనలు సీఎం కేసీఆర్ ఆమోదించారు. ఈ ఛార్జీలు పెంపు అనేది ప్రస్తుతం పెరిగిన ధరలతో పోల్చినప్పుడు కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని, ప్రస్తుతం పెరిగిన ధరలతో డైట్ ఛార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. అలాగే గత 8 నెలలుగా పెండింగ్ లో ఉన్న డైట్ బిల్లులు కూడా విడుదల చేయాలని కోరుతుంది. ఈ పెంచిన ఛార్జీలు కేవలం డైట్ మాత్రమే కానీ కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదు. కాస్మోటిక్ ఛార్జీలు ప్రస్తుతం నెలకు బాలురకు 62 రూపాయలు, బాలికలకు 100 ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో ఇస్తున్నారు. ఇవి ఏమాత్రం సరిపోవు. కళాశాల విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్‌లో పాకెట్ మనీ పేరుతో కొంత ఛార్జీలు ఇచ్చిన ప్రస్తుతం ఇవ్వడం లేదు. అందుకే కాస్మోటిక్ ఛార్జీలు బాలురకు నెలకు 500 బాలికలకు 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. కళాశాల వసతి గృహాల విద్యార్థులకు నెలకు 1500 పాకెట్ మనీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంది

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అధినేత కేసిఆర్ కుమారుడు ఐటీ శాఖ మంత్రి జన్మదిన వేడుకలను ఈ రాష్ట్రంలో జరుపుకోవడం సంతోషంగాఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలను కట్టే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయిన తర్వాత ఎంతో ఐటి రంగం ముందుకు సాగిందన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతి గడప గడపకు చేరే విధంగా కృషి చేశారన్నారు. నేడు ఆయన పుట్టిన రోజును ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ సందర్భంగా పేదలను ఆదుకునేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జిల్లా సోమయ్య, మండల మీడియా ఇన్చార్జి ఎడ్ల మహేష్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, నాయకులు దండంపల్లి సైదులు, కొమురయ్య, ఆకుల ప్రభాకర్, పులి సాంబయ్య, ఉపేందర్, పిడుగు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల



మంత్రి ఎర్రబెల్లి దయాన్న స్ఫూర్తితో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేస్తూ అండగా నిలుస్తున్నాడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన పోచంపల్లి యాకయ్య ఇటీవల చేయి విరిగి హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకోగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ యాకయ్యను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలంలోని భాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పానుగంటిగిరి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, పెద్దగొని వెంకటయ్య, పోచంపల్లి కొండయ్య, శ్రీకాంత్ గౌడ్, యువసేన సభ్యులు బోరం నరేందర్ రెడ్డి, చంద్రగిరి సంపత్, మానుపాటి ఉపేందర్, గోరుపెల్లి సంపత్, దేవర చిన్న సోమయ్య, జోగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యానికి కేసీఆర్ ప్రభుత్వం భరోసా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలతో పాటు గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం కేసీఆర్ చిత్రపటానికి భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి నాయక్, మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్ విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సన్న బియ్యంతో అన్నం పెడుతూ వారికి నాణ్యమైన విద్యతో పాటు చక్కటి భోజనాన్ని కూడా ఇప్పటికే అందిస్తున్నారని, విద్యార్థులకు మరింత గొప్పగా భోజన వసతులను కల్పించేందుకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్ శాఖలతో పాటు మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, గురుకులాల్లో 3,214 హాస్టళ్లలో చదువుతున్న 7.5 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామములో తెలంగాణ రాష్ట్ర విఆర్ఓల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొలనుకొండ సతీష్ మాతృమూర్తి గోలనుకొండ సోమక్క దశదిన కార్యక్రమానికి ఆదివారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు, ప్రజాప్రతినిదులు, ముఖ్య నాయకులు, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

పాఠ్యపుస్తకాలు, టీచర్లు, లేకుండా చదువు ఎలా - కార్పొరేట్, ప్రైవేట్ ఫీజులకు కట్టడేది - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి ఆరోపించారు. ఆదివారం పాలకుర్తిలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవకుమార్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికి ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పాఠశాలలకు సరిపడా ఉపాధ్యాయులు లేరని పాఠ్యపుస్తకాలు నేటికీ అందకపోవడంతో చదువులు ఎలా సాగుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందిస్తామని చెప్పి గొప్పగా ప్రకటించి ఇప్పటికీ తెలంగాణలో విద్యార్థులకు యూనిఫామ్ అందలేదని విమర్శించారు. తెలంగాణ విద్యాదినోత్సవానికి పాత బట్టలతోనే విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. రెండు జతలు యూనిఫామ్ ఇస్తామని ఇప్పటికీ అందించలేదన్నారు. పూర్తిస్థాయిలో 100 శాతం పాఠ్యపుస్తకాలు అందించామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో, ఉర్దూ మీడీయం,ఇతర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఆయా మీడియం పాఠ్యపుస్తకాలు అందలేదని ఆరోపించారు. ఇంటర్ కళాశాలలో, కెజిబివిలు, గురుకులాలు ఒక్కపుస్తకం ముద్రించి కళాశాలలకు పంపలేదని విమర్శించారు. పాఠ్యపుస్తకాలు లేకుండా పేద విద్యార్థులు చదువులు ఏలా చదువుకోవాలని. 24, వేల టీచర్ పోస్టులు, 12000 వేల లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని. అధ్యాపకులు లేకుండా, పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు ఎలా బోధిస్తారని ప్రశ్నించారు. గురుకులాలు, హాస్టల్స్ నిధులు లేక నాణ్యమైన భోజనం అందడం లేదని, త్రాగునీరు, మరుగుదొడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజాన్స్ అవుతున్న కనీసం స్పందించే వారు లేరని. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిధులు లేవని, టాయిలెట్స్ లేవని, మధ్యాహ్నం భోజనం చేసి ప్లేట్స్ కడగడానికి కూడా తాగునీటి సౌకర్యాలు లేవన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చల విడిగా లక్షలాది రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని. ఇంజనీరింగ్, మెడికల్ సీట్లకు ఫీజుల రెగ్యూలేషన్ ఉందని, పాఠశాల, ఇంటర్ కళాశాల ఫీజులు నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ఫీజు నియంత్రణ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 5,177 కోట్లు రూపాయాలు ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని,2019-2023 సంవత్సరాల ఫీజులు విడుదల చేయకుండా పేద విద్యార్థులకు చదువుకు దూరం చేస్తున్నారని విమర్శించారు. వర్సిటీలకు నిధులు లేక రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ యూనివర్శిటీలలో పాలనంతా అస్తవ్యస్థంగా మారిందని, అవీనీతి పెరిగిందని, దీనికి నిదర్శనం తెలంగాణ వర్శిటినేనన్నారు.

అనంతరంజిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ బిసివసతి గృహాలకు ఆన్‌లైన్ పద్దతిలో ప్రవేశాలు జరిపే పద్దతిని వెనక్కి తీసుకోవాలని, పాత పద్దతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి, తెలుసుకోవడానికి కనీసం ఇప్పటి వరకు ముఖ్యమంత్రి కానీ, విద్యాశాఖ మంత్రి కానీ ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేదని, విద్యారంగం పట్ల ప్రభుత్వం దృష్టి ఎలా ఉందో అర్ధం అవుతుందన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్, జిల్లా కమిటీ నాయకులు రమేష్, విప్లవ్ రెడ్డి, విఘ్నేష్, సాయి రామ్, సాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మణిపూర్ సంఘటనను తెలంగాణ అంబేద్కర్ సంఘం కేసముద్రం మండల శాఖ, ఎంఆర్పిఎస్ సంయుక్తంగా ఖండించారు. యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైనది భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడినటువంటి దుండగులను కఠినంగా శిక్షించాలని తీర్మానం చేశారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుగొండ ఏలియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిర్రు వెంకన్న, జిల్లా నాయకులు మంద సాయిబాబా, అన్నిపాక వెంకన్న, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, మిట్ట గడుపుల బిక్షపతి, దండు శ్రీనివాస్, కటుకూరి ప్రేమ్ కుమార్, జన్ను శ్రీనివాస్, వంగళ అశోక్ పాల్గొన్నారు. మరోవైపు మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలను అరికట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొమ్మనమైన అనసూర్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం చేసి హత్య చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. భారత సంప్రదాయాలను గురించి విదేశాలలో గొప్పగా చెప్పుచున్న మోడీ విదేశీ పర్యటనలో ఉన్నమీకు మణిపూర్ మహిళల బాధలు వినిపించట్లేదా మణిపూర్ కుక్కి ఆదివాసి మహిళల పైన జరిగిన ఘటనకు సభ్య సమాజం తలదించవలసిన అవసరం ఉంది. మణిపూర్ వేదికగా దేశ ప్రతిష్టను మంటగలుస్తుంటే ప్రధాని మౌనంగా ఉంటారా..? అని ప్రశ్నించారు. కేంద్ర ప్ర భుత్వం ప్రేక్షక పాత్ర విడనాడి తక్షణమే స్పందించి మణిపూర్ దోషులను కఠనంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



కఠిన శిక్షలు లేని చట్టాలెందుకు..?

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నరసింహులపేట : మణిపూర్‌లోని ఇద్దరు కుకి మహిళలపై జరిగిన దారుణ సంఘటన దేశంలోని స్త్రీలకు గల రక్షణ ఏపాటిదో స్పష్టం చేసింది. సంఘటనపై సుమోటాగా స్పందించిన సుప్రీంకోర్టు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఘాటుగా వ్యాఖ్యానించడం అభినందనీయం. కానీ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తప్పా, మిగతా సమయంలో కోర్టులు కానీ, మీడియా కానీ పట్టించుకోకపోవడం శోచనీయ యని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వాస్తవంగా ఆలోచిస్తే మహిళలపై దేశవ్యాప్తంగా ఎక్కడో ఒక చోట ప్రతినిత్యం ఇలాంటి హత్యలు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు సంఘటన అనంతరం కూడా ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా జరిగిన సంఘటనకు మత రాజకీయం పూసి, లబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరమని, చట్టం తన పని తాను చేసుకుపోతుందనేది నిజమే కావచ్చు కానీ ఇలాంటి సంఘటనల్లో బాధితుల కన్నా ఎక్కువగా రాజకీయ పార్టీలు లాభపడుతున్నాయి అని చెప్పవచ్చు అన్నారు. దేశంలో ఓటు బ్యాంకు రాజకీయాలు ఉన్నంతకాలం మహిళలు, బాధితులు బలవుతూనే ఉన్నారు. నిందితుల పైన ఎన్ని బలమైన చట్టాలు ప్రయోగించినా భారత చట్టాలలోని బలహీనతలు ఆధారంగా నిందితులు జైలు నుండే కాదు, కేసుల నుండి కూడా బయటపడుతూనే ఉన్నారు. ఇలాంటి కేసుల్లో అయితే విదేశాల్లో ఖచ్చితంగా మరణ శిక్షలు విధిస్తారు. కానీ మనదేశంలో మాత్రం నిందితుల పక్షాన నీతి సూత్రాలు వల్లిస్తూ దర్జాగా వదిలేస్తాం. అత్యాచారాల విషయాల్లో నిందితులను ఉరి తీయాలి అని వాదించే రాజకీయ నాయకులు ఆ తర్వాత యూటర్న్ తీసుకున్న ఉదంతాలు దేశంలో ఎన్నో వున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకతీరు, అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరు మాట్లాడే నాయకులు ఒక్క మన దేశంలో మాత్రమే కనిపిస్తారు. కోర్టుల్లో పెండింగ్ కేసులు, దీర్ఘకాలిక విచారణ కారణంగా బాధితులకు సత్వర న్యాయంజరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి : ఇందిర

జనగామ కలెక్టరేట్ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించడమే కాకుండా పంట పొలాల్లోకి తీసుకువెళ్లి గ్యాంగ్ రేప్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాలకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను శిక్షించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పరవళ్లు తొక్కుతున్న జలపాతాలు..!



పెద్దగుట్టపై పాండవుల జలపాతం...

నవతెలంగాణ-బయ్యారం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అద్భుత జలపాతాలు ఎంతో ఆకర్షణీయంగా పరవళ్ళు తొక్కుతున్నాయి. దట్టమైనఅటవీ ప్రాంతంలో ఎంతో ఆకర్షణీయంగా ప్రకృతి వడిలో నుంచి జాలువారుతున్న పరవళ్ళతో ఏడు బావులు, పెద్దగుట్టపై గల పాండవుల జలపాతం, బోల్లి జలపాతాలు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు చేస్తున్నాయి. దట్టమైన అడవి ప్రాంతంలో ఎంతో ఆకర్షణీయంగా అద్భుతంగా పరవళ్ళు పారుతున్న ఏడు బావుల జలపాతాన్ని వీక్షించేందుకు యువత, ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. బయ్యారం మండలానికి సరిహద్దు చివరి ప్రాంతమైన మిర్యాలపెంట సమీపంలోగల దట్టమైన అడవి ప్రాంతంలో ఈ ఏడు బావుల జలపాతం జల సవ్వడితో పారుతున్నది. ఎత్తైన గుట్ట పై నుంచి పరవళ్ళు తొక్కుతూ బావి క్రింద బావి వరుసగా ఏడు బావులు పేర్చినట్లుగా ఈ జలపాతం ఏర్పడింది. ప్రకృతి అందాలను ఆస్వాదించే ప్రకృతి ప్రియులు ఈ జలపాతాన్ని వీక్షించేందుకు తీవ్ర ఆసక్తి కనబరుస్తున్నారు.



ఏడుబావుల జలపాతం...

అబ్బురపరిచే అద్భుత పెద్ద గుట్ట జలపాతాలు...

చుట్టూ కొండలు ఎటు చూసిన అడవి, భూమత పచ్చని చీర కట్టినట్లుండే సోయగం అద్భుత జలపాతాలు బయ్యారం గుట్ట పై గల పాండవుల జలపాతం. కొండల పై నుంచి వంద అడుగుల ఎత్తు నుండి జారి పడే జల దార నెల తల్లిని ముద్దాడే అధ్భుత సన్నివేశం. ఈ జలపాతాన్ని వీక్షించేందుకు యువకులు, ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రకృతి ప్రియులు ఈ జలపాత అద్భుత ధృశ్యాన్ని ఆస్వాదించేందుకు బారులు తీరుతున్నారు.

మినీ బోగాతా జలపాతం గలగలలు...

విస్తారంగా కురుస్తున్న వర్షాలకు సరిహద్దుల్లో ఉన్న గుట్టల నుండి నీటి ధారలు జాలువారుతున్నాయి. మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న మెట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో ఈ బోల్లి (మినీ బోగాతా) జలపాతం అందరినీ ఆకర్షింప చేస్తుంది. ఈ జాలువారుతున్న నీటి ధరలను చూసేందుకు మండల ప్రాంత యువత పరుగులు తీస్తుంది. కేవలం వర్షం పడినప్పుడే నీటి ధారలు పడే ఈ ప్రాంతాన్ని బొల్లి జలపాతంగా పిలుస్తారు. ఈ ప్రాంతం అంతా ప్రకృతి ప్రియులకు కనువిందు చేస్తుంది. వర్షం కురిసినప్పుడు ఎక్కువ మొత్తంగా నీటి ప్రవాహం ఏర్పడి జలపాతం గలగలలు ఎంతో ఆహ్లాదకరంగా వినిపిస్తోంది. ఈ బొల్లి జలపాతం అందరినీ ఎంతగానో ఆకర్షింప చేస్తుంది.



మినీ బోగాతా జలపాతం...

దళిత బంధు పథకం రెండో విడతను త్వరగా ప్రారంభించాలి : దళిత సంఘాల డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత బంధు పథకం రెండవ విడతను త్వరగా ప్రారంభించాలి అని ఆదివారం మానుకోట జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కుల వివక్ష పోరాట సమితి (కేవిపిఎస్), దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్ ఎంఆర్పిఎస్) మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డి) అంబేద్కర్ ఆశయ సాధన సమితి, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ సమితి సభ్యులు నర్రశ్రావణ్,టీఎస్ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు సోమార పు వీరస్వామి, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు హెచ్ వెంకటేష్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకులు కొత్తపల్లి కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర మహేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళారుల చేతిలో దగా పడిందని, పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాబోవు ఎన్నికల కంటే ముందే త్వరగా రెండవ దశ దళిత బంధు పథకాన్ని విడుదల చేసి, ముందుగా నిరుపేద దళిత కుటుంబాలకు అందచేయాలని, రాజకీయ జోక్యం లేకుండా రాజకీయాలకు అతీతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకం త్వరగా ప్రారంభించక పోతే ఉమ్మడి దళిత సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి నీరుడి సామెల్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మీసాల సురేష్, కెవిపిఎస్ పట్టణ కార్య దర్శి మందుల మహేందర్, పాఠశాల కుమార్, ఎంహెచ్డీ జిల్లా కార్యదర్శి జెనుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి లైట్లు ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం బజార్‌లో గత రెండు వారాలుగా వీధి లైట్లు వేలగాక పోవడంతో ఈ బజారుకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అసలే వర్ష కాలం జోరుగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పనుల నిమిత్తం సెంటర్‌కు రావాలంటే ఈ ప్రాంత ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. వర్షాలకు బురద మయంగా ఉన్న ఈ ప్రాంతంలో విష పురుగులు సంచరించే అవకాశం ఉందని వీధి లైట్లు లేక చీకటిగా ఉన్న ఈ బజార్‌లో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ఈ బజార్ ప్రజలు వేడుకుంటున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి : బీజేపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

ముప్పారం నూతన ఇనుగుర్తి మండలానికి వెళ్లే ప్రధాన రహదారి గురు ప్రక్కల ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డుప్రక్కల ఉన్న బావులకు కంచెను తక్షణమే ఏర్పాటు చేయాలని ముప్పారం గ్రామ బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షుడు కామినేని బాలరాజు అన్నారు. మండలంలోని ముప్పారం నుండి ఇనుగుర్తి గ్రామానికి వెళ్లే విరుప్రక్కల ప్రమాదం ఉన్నచోట నిలబడి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిరసన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముప్పారం గ్రామ ప్రజలం నూతనంగా ఏర్పాటు మండలానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరు ప్రక్కల హెచ్చరిక బోర్డు లేక ఎక్కడ ఏమి ప్రమాదం జరుగుతుందో అని వాహనదారులు భయాందోళన గురవుతున్నారన్నారు. అంతేకాకుండా రోడ్డుకు ప్రక్కనే పెద గుర్తుకు పోయే ప్రధాన రహదారి ఎడమ ప్రక్క గతంలో తీసిన వ్యవసాయ బావులు పెద్దగా ఉన్నాయని ఎదురుగా ఏదైనా వాహనం వస్తే వెళ్లే వాహనం పక్కకు నుండి వెళ్తున్న క్రమంలో లేదా అనుకోకుండా ప్రమాదవశాత్తు డ్రైవింగ్ మిస్ అయితే అక్కడ ఉన్న బావుల లో పడి ప్రాణాలు పోయే అవకాశాలు చాలా ఉన్నాయని తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ బావులకు ప్రక్కన రోడ్డుపైన కాంచ ఏర్పాటు చేసి ప్రమాదలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భోగ అనిల్, నర్రా సీన్, గుండా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామ పంచాయతీ నూతన కమిటీ

నవతెలంగాణ-నరసింహులపేట (కురివి)

కురవి మండల నూతన కమిటీ ఎన్నికల అధ్యక్షులు బ్రహ్మం అధ్యక్షతన సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య సమక్షంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బ్రహ్మం మాట్లాడుతూ కమిటీని బలోపేతం చేయాలని సూచిస్తూ ఇప్పుడు ఎన్నుకోబడుతున్న ప్రతి ఒక్కరూ సంఘానికి అన్ని వేళలు అందుబాటులో ఉంటూ మీయొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ సంఘానికి తోడ్పడాల్సిందిగా కోరారు. అనంతరం పోతుగంటి మల్లయ్య మాట్లాడుతూ కమిటీని ప్రకటించడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎస్.కె మంజూరు ఆలీ, కార్యదర్శిగా ఎస్.లచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా ఎస్.కె సొందు, ఎల్.వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల ఇన్చార్జిగా గుగులోతురమేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా నిమ్మలగంటి కృష్ణ, తోకల రామచంద్రు, కోశాధికారిగా బొల్లోజు ఉపేంద్ర చారి, మండల కమిటీ బి.కిషన్, ఈ.వెంకన్న, బి.స్వామి, డి.యుగంధర్, వెంకటలక్ష్మి, జి.శ్రీనివాస్, జి.కృష్ణ, జె.శ్రీనివాస్, వీరభద్రంలను మండల కమిటీగా ప్రకటించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని పేర్కొనడం జరిగింది.

కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నరేష్



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నియోజక వర్గ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా భోనగిరి పిపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో పుష్ప గుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభకాంక్షలు తెలిపారు.

వారెవ్వా... పొద్దాడు చెట్టు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఓ పొద్దాడు తాటి చెట్టుకు తాటి ముంజలు కాయడంతో గౌడన్నలు ఆశ్చర్యానికి లోనై వారెవ్వా.... పొద్దాడు చెట్టు అంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని తాటి వనంలో ఆదివారం ఈవిధంగా పొద్దాడు చెట్టుకు తాటి ముంజలు కాసి వింతగా దర్శనమిస్తోంది.

బిక్షపతి సేవలు చిరస్మరణీయం : బీజేపీ

నవతెలంగాణ-పెద్దవంగర

సుదీర్ఘకాలం పార్టీ బలోపేతం కోసం పని చేసిన బీజేపీ సీనియర్ నాయకుడు గడపురం బిక్షపతి (56) సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మతిచెందారు. ఆదివారం భారత కుటుంబాన్ని పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయంతో పాటుగా, క్వింట బియ్యం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలుగా పనిచేసిన నాయకుడు బిక్షపతి అని, నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి శిక్షణా తరగతుల కన్వీనర్ పాకానాటి దామోదర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శి మేడేపల్లి సోమన్న, పెద్దవంగర, తొర్రూరు, పాలకుర్తి మండలాల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, పల్లె కుమార్, కమ్మగాని శ్రీకాంత్, నాయకులు పైండ్ల రాజేష్, సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ శివ, తలారి సోమన్న, అప్పిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఇదేం తిరకాసు.... ?

పనితీరు, నాలుగేళ్లు పూర్తియితేనే రెగ్యులరైజ్

నిబంధనలతో ఆందోళన చెందుతున్న జేపీఎస్‌లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రెగ్యులరైజ్ చేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు (జేపీఎస్)లకు ఆశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిబంధనల పేరుతో ఆందోళనకు గురిచేస్తోంది. నాలుగేళ్ల సర్వీస్, పని తీరు ఆధారంగా పర్మినెంట్ చేస్తామని తాజాగా సర్కారు కిరికిరి పెట్టిందని జేపీఎస్ లు వాపోతున్నారు.వీరిని 2019, ఏప్రిల్ 12న ప్రభుత్వం నియమించింది.మొదట మూడేళ్ళు కాంట్రాక్టు ప్రతిపాదన ఉద్యోగాల్లో నియమించుకోగా, పని ఒత్తిడి కారణంగా చాలామంది మధ్యలోనే మానేశారు. మానేసిన వారి స్థానంలో నాలుగైదు విడతలుగా కొత్తవారిని తీసుకున్నారు. ప్రస్తుతం మండలంలో 13మంది పని చేస్తున్నారు.గతేడాది ప్రభుత్వం జివో-26 ద్వారా ప్రావిజన్ కాలాన్ని మరో ఏడాది పెంచగా,ఈ ఏడాది ఏప్రిల్ వరకు ముగిసి పోయింది. దీంతో తమను రెగ్యులరైజ్ చేయాలని గత ఏప్రిల్ 28 నుంచి 16 రోజులపాటు జిపిఎస్‌లు సమ్మెకు దిగారు.సమ్మె విరమించకపోతే ఉద్యోగాల్లో నుంచి తీసేస్తామని ప్రభుత్వం హెచ్చరించడంతో మే 13న తిరిగి విధుల్లో చేరారు. ఆతరువాత జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ఆశలు రేకెత్తాయి.

తాజాగా కిరికిరి

నాలుగేళ్ల ప్రావిజన్ కాలాన్ని పూర్తి చేసుకున్నవారినే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిసింది. ఈ నేపథ్యంలో విధివిదానాల తయారీకి అధికారులు కసరత్తు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.జిల్లాలో నాలుగేళ్ల పూర్తి చేసుకున్న వారి వివరాలు సేకరిస్తున్నారు.భూపాలపల్లి జిల్లాలో మొత్తం 196 యండగా వారిలో నాలుగేళ్ల పూర్తయిన వారు 104 ఉన్నారు. మండలంలో మొత్తం జిపిఎస్ లు 13 ఉండగా నాలుగేళ్ల పూర్తి చేసుకున్నవారు 9 మంది ఉన్నట్లుగా తెలుస్తోంది.జిల్లా కమిటీ ద్వారా జేపీఎస్ ల పనితీరును ప్రావీణ్యం తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.నిర్దేశిత లక్ష్యాల్లో మూడింట రెండోవంతు పూర్తి చేసిన వారికి మాత్రమే క్రమబద్దీకరణలో అవకాశం కల్పిస్తామని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలతో జేపీఎస్ లు అయోమయానికి గురితున్నారు.బేషరతుగా అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.నాలుగేళ్ల పూర్తియిన వారినే రెగ్యులరైజ్ చేస్తే మా



పరిస్థితి ఏమిటని మిగిలినవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ లోపు ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే ప్రక్రియ నిలిసిపోతుందని,ఆతరువాత వచ్చే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తుందో లేదోని ఆందోళన చెందుతున్నారు.

పనితీరు,ప్రాతిపదికనే రెగ్యులరైజేషన్..

పనితీరు ఆధారంగానే రెగ్యులరైజేషన్ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ బాధ్యతలను జిల్లా కమిటీలకు అప్పగించింది.కమిటీలో కలెక్టర్, అదనపు కలెక్టర్, డిపిఓ,అటవీశాఖ అధికారితోపాటి మండస్తాయి అధికారి ఒక్కరూ ఉంటారు. జేపీఎస్ లు విధుల్లో చేరిన నాటి నుంచి హాజరు,ప్రభుత్వ కార్యక్రమాల అమలు, క్షేత్రస్థాయిలో వారి ప్రవర్తన, పథకాల అమలు తీరు, ప్రజలకు సంబంధించిన సేవలు వంటి సుమారు పది అంశాల వారిగా వారి పనితీరు పరిశీలించనున్నారు. ఆతరువాత ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు.

పథకాల అమలులో కీలకంగా..

విధుల్లో చేరినప్పటి నుంచి తాము ప్రభుత్వ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్నామని ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ సైతం పలు సందర్భాల్లో ప్రశంచించారని జేపీఎస్ లు గుర్తు చేస్తున్నారు. గ్రామాలకు జాతీయ అవార్డులు రావడంలో జేపీఎస్ ల పాత్ర కీలకంగా ఉందని కొనియాడారు. గ్రామపంచాయితీల్లో ఇంటి పన్నుల వసూళ్లు,హరితహారం, పారిశుధ్యం, నర్సరీ,వైకుంఠదాము, డంపింగ్ యార్డుల నిర్వహణ,జనన,మరణ ధ్రువీకరణ పత్రాల జారీ,ఇంటి నిర్మాణ అనుమతులు వంటి పనులను నిర్వర్తిస్తున్నారు. రెగ్యులరైజ్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తూ ప్రశంసలు పొందుతున్నారు.ఈ నేపథ్యంలో నిబంధనలు లేకుండా అందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు..

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు వారోత్సవాలు విజయవంతం చేయండి

రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలను విజయవంతం చేయాలని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ పిలుపునిచ్చారు. పిఆర్టియు టిఎస్ ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ అధ్యక్షతన సమన్వయ కర్త వేం యాకూబ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీపాల్ రెడ్డి మాట్లాడారు. రేపటినుండి జరగబోయే సభ్యత్వ వారోత్సవాలలో ప్రతి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులందరికీ సంఘం చేసిన కృషిని వివరిస్తూ సభ్యత్వం స్వీకరించాల్సిందిగా ప్రోత్సహించా లని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మధ్యంతర భతి ఇప్పించడం,సిపిఎస్ రద్దుకై కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తున్నామని, పెండింగ్ బిల్లులు సమస్య ఈ నెలాఖరులోపు పరిష్కారం కాకపోతే ఉద్యమ కార్యాచరణ తో ముందుకు వెళ్తామని తెలిపారు.ప్రస్తుత జిల్లా



అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ అనారోగ్య కారణాలతో బాధ్యతలను బాధ్యత నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన సందర్భంలో వారి రాజీనామాను ఆమోదించి అసోసియేట్ అధ్యక్షుడిగా ఉన్న కాసర్ల రమేష్‌ని అధ్యక్షుడిగా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా బీఅర్ఎస్ నుండి పాయ మానేశ్వర్‌రావుని అభ్యర్థి గా ప్రకటించాలని దేవులపల్లి సత్యనారాయణ అధ్యక్షతన, సమన్వయ కర్త వెం యాకూబ్ రెడ్డి సమక్షంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో 9 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల, ముఖ్య క్రియాశీల సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. పాయ మానేశ్వర్ రావు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి, తన ఉపాధ్యాయ సర్వీస్ ను వదిలి పెట్టి , ప్రజల మనలను అందుకొని సేవా తత్పరతో ములుగు నియోజకవర్గ అభివద్ధిపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తిగా శాసనసభ్యునిగా ఎన్నికైనట్లయితే నియోజక వర్గం అభివద్ధికి కృషి చేస్తారని అన్నారు. అందుకే పాయ మానేశ్వర్ రావు కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని జిల్లా కార్యవర్గం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో పత్రిక ప్రధాన సంపాదకుడు మంచిర్యల జిల్లా అధ్యక్షులు ఇన్నారెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభా కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ , రాష్ట్ర బాధ్యులు ధర్మయ్య, ముకుంద రెడ్డి, భూక్యా బాబు రావు,నారాయణ రావు,9 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ,సీనియర్ సభ్యులు,క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- తాడ్వాయి

రేపటినుండి జరిగే పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మేడారంలో ములుగు జిల్లా పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, సమన్వయకర్త వేం యాకూబ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడారు. ప్రతి పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులందరికీ సంఘం చేసిన కృషిని వివరిస్తూ సభ్యత్వం స్వీకరించాల్సిందిగా ప్రోత్సహించాలని పిలుపు ని చ్చారు. ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గౌరవ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ ఉపాధ్యాయులు పాయం మానేశ్వర్ రావును నిలబెడుతున్నట్లు తీర్మానించారు. పత్రిక ప్రధాన సంపాదకుడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఇన్నారెడ్డి,



భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రేగురి సుభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు ధర్మయ్య, ముకుంద రెడ్డి భూక్యా బాబురావు నారాయణ రావు 9 మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ సభ్యులు, క్రియాశీలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్పీని కలిసిన సిఐలు, ఎస్ఐలు

నవతెలంగాణ మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా కరుణాకర్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. పలువురు సీఐలు, ఎస్సైలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఎస్పీని కలిసిన వారిలో మహాదేవపూర్ సీఐ కిరణ్, కాటారం సిఐ రంజిత్ కుమార్, మహాదేవపూర్ కాలేశ్వరం, పలిమల ఎస్సైలు రాజకుమార్, భగవాన్ సేన, లక్ష్మణరావు అరుణ్ కుమార్ ఉన్నారు.

చల్లా నారాయణ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలో పలు కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఆదివారం పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పంతంగి నాగరాజు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అంబట్ పల్లి గ్రామ వాస్తవ్యులు బాసాని బుజ్జి ఇటీవలే మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజయ్య, మధుసూదన్‌రావు, గట్టయ్య, సమ్మయ్య, రాజయ్య, మల్లయ్య, పార్టీ కాటారం ఉపాధ్యక్షులు బాపు రెడ్డి,పంతంగి రాజయ్య, చిప్ప జయంత్, రాజగట్టు, రాజయ్య, రంజిత్,తడకల మురళి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లా రెడ్డి,బొడ్డు ఆశయ్య,రమేష్, తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణ శంఖారావంలో పాల్గొన్న మంథని ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహదేవపూర్

హుజురాబాద్‌లో ఆదివారం జరిగిన బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలం సూరారం పండిత పురోహితులు దిలీప్ శర్మ, కాళేశ్వరం పురోహితులు పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

చల్లా నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ పలిమెల

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోతె కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. మాజీ సర్పంచ్ సుధాకర్,మాజీ సర్పంచ్ రాజయ్య, మధుసూదన్ రావు, బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి, పార్టీ కాటారం ఉపాధ్యక్షులు బాపు రెడ్డి,పంతంగి రాజయ్య,జయంత్, రాజగట్టు, రాజయ్య, రంజిత్,తడకల మురళి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్లా రెడ్డి,బొడ్డు ఆశయ్య,రమేష్, పులి గౌతమ్, తదితరులు ఉన్నారు.

పభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-గణపురం

కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని అఖిలభారత అసంఘటిత కార్మిక ఉద్యోగుల భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు జెట్టి కనకరాజు అన్నారు ఆదివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో భారత అసంఘటిత కార్మిక ఉద్యోగుల కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కనకరాజు మాట్లాడుతూ కార్మికుల శ్రమ ను దోసుకుంటున్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల కు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు కార్మికులపక్షాన కాంగ్రెస్ పార్టీ, మాత్రమే పనిచేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో చెల్పూర్ నాయకులు,పల్లెపాటి, స్వామి రావు, యూత్, అధ్యక్షులు, తీగల, శ్రీకాంత్, పోల్సాని, కరుణాకర్ రావుసీత శ్రీకాంత్ కంచర్ల, కుమార్, చాగర్ల, కళ్యాణ్, కానుగంటి, నవీన్, అల్లూరి, రాజు, మిట్టపెల్లి, గణేష్. తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ?-మొగుళ్ళ పల్లి

మండలకేంద్రానికి చెందిన సర్పంచి మోటె ధర్మారావు తల్లి మోటె రాధాభాయి ఇటీవలే అనారోగ్యంతో మరణించింది.ఆదివారం ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్యపిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు,నాయకులు సంజీవరెడ్డి, పున్నం చందర్ రావ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని వేములపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన పోతుగంటి దుర్గేశం, అనారోగ్యంతో మరణించిన గుత్తికొండ జంపయ్య కుటుంబ సభ్యులను జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపి నగదు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాం సుందర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పోరిక రామన్న

నవతెలంగాణ- ములుగు

పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ములుగు జిల్లాకు చెందిన పోరిక రామన్న నాయక్ ను నియమించారు. పిఆర్టియు తెలంగాణ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశము రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య అధ్యక్షతన ఆదివారం హైదరాబాదులో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాతూరి సుధాకర్ రెడ్డి (లెజిస్లేటివ్ కౌన్సిల్) కాటేపల్లి జనార్దన్ రెడ్డి(మాజీ ఎమ్మెల్సీ) హాజరయ్యారు. పిఆర్టిఓ తెలంగాణ కార్యవర్గంలో ములుగు జిల్లా నుండి పోరిక రామన్న నాయక్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ములుగు జిల్లా అధ్యక్షులు వాంకుడోతు జ్యోతి,ప్రధాన కార్యదర్శి రవి, అన్ని జిల్లాల అధ్యక్షులు - ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి కార్యవర్గంలో ఎన్నుకున్నందుకుగాను రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా కార్యవర్గానికి పోరిక రామన్న నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ పాలనకు సాక్ష్యంగా నిలిచిన...

బయ్యారం పెద్ద చెరువు..!

మండల రైతాంగానికి జీవనాధారం - ప్రకృతి సిద్ధంగా నిండుతున్న పెద్ద చెరువు - బయ్యారం,గార్ల మండలాల రైతాంగానికి వరం

నవతెలంగాణ-బయ్యారం

సుమారు 800 ఏండ్ల క్రితం కాకతీయుల చరిత్రకు నేటికి తెలంగాణలో ఆనవాళ్లు కనబడుతున్నాయి. ప్రజాహితం కోసం చేసిన ప్రజోపయోగమైన పనులు, ఇప్పటికీ ప్రజావసరాలుగా వర్ధిల్లుతున్నాయి. పాలకులు మాత్రం వాటిని గుర్తించి నేటి ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి పరచడంలో వెనుకంజలోనే ఉంటున్నాయి. తెలంగాణలోని ఓరుగల్లు జిల్లాలో కాకతీయులు 11నుండి 12వ శతాబ్ధం వరకు తవ్వించిన చెరువులు (తటాకాలు) నేటికి కొన్ని అభివృద్ధికి నోచుకుంటుండగా మరికొన్ని శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. ఒకటిన్నర టిఎంసిల నీటి సామర్థం కలిగిన చెరువుల్లో చెప్పుకోదగినవి రెండు మూడే ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాకాల, రామప్ప, లక్నవరం సరస్సులు ఒకటి నుండి రెండు టిఎంసిల లోపు నీటి సామర్థం కలిగిన తటాకాలుగా ఉన్నాయి. అవి కాకుండా గణపసముద్రం, కేస్రం సముద్రం లాంటి చిన్నతరహా చెరువులు కూడా ఉన్నాయి. ఒకటిన్నర టిఎంసిల నీటి సామర్థం ఉన్న సరస్సులలో బయ్యారం పెద్ద చెరువు సరస్సు కూడా ఉంది. ఆ సరస్సును నాటి నుండి నేటి వరకు అభివృద్ధి చేయడంలో ఎవరు కూడా ముందుకు రాలేదు. బయ్యారం అడవుల్లో నిక్షప్తమై, అపారమైన ఖనిజ సంపద దేశవ్యాప్తంగా గుర్తింపును పొందింది. ఆ ఖినిజ సంపదను వెలికి తీసి చుట్టూ ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎన్నికల ముందు రాజకీయ ప్రధాన అస్త్రంగా మారింది. అయితే ఆ ఖనిజ సంపద గుట్టలను ఆనుకొని ఉన్న బయ్యారం చెరువు దాని చరిత్ర, శిధిలమై పోతున్న చరిత్రకు సాక్షం ఉన్నప్పటికి ఎవరు కూడా దానివైపు కన్నెత్తి చూడడం లేదు. బయ్యారం చెరువుకు ఒక విశిష్టమైన చరిత్ర దాగి ఉంది. కాకతీయ రాజుల వంశంలోని మహాదేవుని భార్య బయ్యమాంబ పేరుతో ఆమె కూతురు మైలాంబ తవ్వించిన ప్రధాన తటాకంగా చరిత్రలో నిలిచి ఉంది. పాకాల సరస్సు వెనుక నున్న గుట్టల నుండి జాలు వారిన నీటికి ఆనకట్టను నిర్మించి 20 వేల పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే చెరువుగా దాని తీర్చిదిద్దారు. నాటి బయ్యమాంబ చెరువే నేటి బయ్యారం పెద్ద చెరువుగా ప్రసిద్ధికెక్కింది.

చెరువు నీర్మాణం తీరు...!

కాకతీయుల పరిపాలనలో సాగు, తాగునీటి కోసం మొదటి ప్రాధాన్యతను ఇచ్చారు. నీటి వనరులున్న ప్రతి చోట గొలుసుకట్టు చెరువులతో పాటు మధ్యతరహా ప్రాజెక్టులను నిర్మించారు. ఓరుగల్లు జిల్లాలోని హన్మకొండ, గణపతి సముద్రం, కేసముద్రం, రామప్ప, లక్నవరం,పాకాల,బయ్యారం చెరువులను తవ్వించారు. ఒక్కొక్కరి పేరు మీద ఒక్కొక్కరి జ్ఞాపకార్థంగా చెరువులను నిర్మించారు. పాకాల సరస్సును గణపతి దేవరాజు పాలనలో మహామంత్రిగా ఉన్న బయ్యన నాయకుని ఆధ్వర్యంలో జగధాల ముమ్మడి నిర్మించారు. పాకల సరస్సుకు ముందే బయ్యారం చెరువును గణపతి దేవుని తల్లికి జ్ఞాపకార్థంగా ఆయన చెల్లెలు మైలమాంబ బయ్యమాంబ చెరువును నిర్మించారు. మహాదేవుని ఇల్లాలు బయ్యమాంబ, ఆ దంపతుల సంతానమే గణపతి దేవ చక్రవర్తి ఆయన సోదరి మైలమాంబ. 11వ శతాబ్ధంలో మైలమాంబ తన తల్లీ బయ్యమంబ జ్ఞాపకం కోసం బయ్యారం తటాకాన్ని తవ్వించి ఆ చెరువుకు బయ్యమాంబ చెరువుగా నామకరణం చేశారు. చెరువు నిర్మాణాన్ని పరిశీలించినప్పుడు ఆసక్తికరమైన ఇంజనీరింగ్ పరిజ్ఞానం కనబడుతుంది. రామప్ప, లక్నవరం, పాకాల, బయ్యారం నాలుగు సరస్సులన్నీ కూడా ఒకదానిపై ఒకటి ఆకాశాన్ని తాకినట్లుగా ఉండే కొండలుగా వరుసగా ఉంటాయి. ఆ కొండల నుండి జాలు వారిన నీటికి ఆనకట్టలు కట్టి సరస్సులుగా తీర్చిదిద్దారు. బయ్యారం సరస్సు



నిర్మాణంలో ఉత్తర భాగంలో వరుసుగా ఉండే కొండలు దక్షిణ భాగంలో కూడా వరుసగా ఉన్న కొండలు పాకాల వెనుక ఉన్న కొండల ద్వారా వచ్చే నీరు బయ్యారం చెరువు శిఖంలో కలుస్తుంది. బయ్యారం చెరువు శిఖానికి రెండు వైపులా ఉన్న కొండల నుండి జాలువారిన నీరు భారీ ఎత్తున కృష్ణానదికి తరలిపోతుంది. దాన్ని గమనించి బయ్యారం చెరువు శిఖం కొండలకు ఆనకట్టను నిర్మించారు. ఆ ఆనకట్ట నిర్మాణమే బయ్యారం చెరువుగా మారి వరదగా వెళ్లే నీరు సరస్సుగా మారింది. ఆ చెరువు నీటి ద్వారా ప్రస్తుతం 20 నుండి 30 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నట్లు అధికారులు చెపుతున్నారు. బయ్యారం చెరువుకు జీవధారగా కొత్తగూడ మండలంలోని పందిపంపుల వాగు నీరు ఎప్పటికి జీవనదిగా పారుతూనే ఉంటుంది. వర్షాకాలంలో కొత్తగూడెం మండలంలోని గుట్టల నుండి వచ్చే నీరు మొత్తం బయ్యారం చెరువుకు చేరుకుంటుంది.

800 ఏండ్లు గడిచిన గుర్తుకు రాని చరిత్ర...

కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులన్నింటికి కూడా ప్రభుత్వాలు తగిన గుర్తింపునిస్తూ వాటి మరమ్మత్తులతో పాటు కాలువల ఆధునీకరణకు భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. ఆసరస్సుల ప్రాంతాలన్నీ అటవీ ప్రాంతం కావడం అక్కడ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి కూడా జరుగుతుంది. వాటికి భిన్నంగా బయ్యారం చెరువు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. కాకతీయుల వంశం నుండే పురుడు పోసుకున్న బయ్యారం చెరువు పర్యాటక ప్రాంతానికి దూరంగా ఉంది. బయ్యారం చెరువు చుట్టూఉన్న గుట్టల ప్రదేశాలు ఉత్తరాంధ్రలోని అరకులోయలను గుర్తుకు తెస్తున్నట్లు ఉంటుంది. ఎటుచూసినా ఎత్తయినగుట్టలు లోయలతో కూడిన భూములు, వాగులు, వంకలతో సుందరంగా ప్రకృతి కనిపిస్తుంది. ఉత్తరాంధ్రలోని అరకు లోయలో సోయగాలు ఏవిధంగా ఉంటాయో దాన్ని పోలిన విధంగానే బయ్యారం ప్రకృతి కనబడుతుంది. బయ్యారం చెరువు చుట్టూ అపారమైన ఖనిజ నిక్షేపాలు దాగి ఉన్నాయి. చెరువు శిఖంతోపాటు ఆయకట్టు భూములు, పక్కనున్న ఎత్తయిన కొండలన్నీ కూడా ఇనుప రాతి గుట్టలతో పాటు లాటిరైట్, డోలమైట్, సున్నపు నిక్షేపాలు అల్యూమినియం తదితర విలువైన ఖనిజ సంపద ఈ చెరువు శిఖం పరిధిలో



దాగి ఉంది. బయ్యారం పెద్దచెరువు పూర్తిగా ఆదివాసీ గిరిజన సంప్రదాయం మధ్యన దాగిఉన్న ప్రకృతి సమూహంగా కనపడుతుంది. అందుకే ఇప్పటి వరకు కూడా అక్కడి ప్రకృతి సంపద చెక్కు చెదరకుండా ఉంది. బయ్యారం చుట్టూ పక్కల కోయ గిరిజన నివాసాలే ఎక్కువగా ఉన్నాయి. వాటి సంప్రదాయానికి అద్దంపట్టే బయ్యారం చెరువు గత చరిత్రకు సాక్షంగా నిలుస్తుంది. బయ్యారం చెరువు ముందే శిలాశాసనాన్ని కాకతీయులు ఏర్పాటు చేశారు. ఆ శిలపై కన్నడ, తెలుగు, మరాఠి భాష లిపితో చెక్కిన శిలాశాసనం ఉంది. దానిఅర్థాన్ని తెలుగులోకి అనువాదం చేశారు. ఆ శిలా శాసనం ప్రకారం 1105లో బయ్యమాంబకు మైలాంబనే కూతురు జన్మించగా తల్లి జ్ఞాపకార్థంగా బయ్యమాంబ పేరుతోబయ్యారం చెరువును నిర్మించినట్లు ఉంది. కాకతీయుల వంశంలో ఎవరెవరూ ఉన్నారు. వారి పరిపాలన, వంశ వృక్షాన్ని కూడా అందులో లిఖించారు.తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల విభజన జరగకముందు బయ్యారం మండలం ఖమ్మం జిల్లా పరిధిలో ఉంది. జిల్లాల విభజన తరువాత బయ్యారం మండలం మహబూబాబాద్ జిల్లాలోకి వచ్చింది. 2016లో చేపట్టిన జిల్లాల విభజనలో మహబూబాబాద్జిల్లాపరిధిలోకి బయ్యారం మండలం వచ్చినప్పటికి నియోజకవర్గం మాత్రం ఖమ్మం జిల్లా పరిధిలో ఇల్లందు నియోజకవర్గంలో కూడా కలిసి ఉంది. బయ్యారం సరస్సు మూడు పెద్ద వాగుల నుండి నీరు చేరుతుంది. బయ్యారం చెరువు నుండి విడుదలయ్యే నీరు బయ్యారం, గార్ల, మహబూబాబాద్ మండలాల పరిధిలోని ఆయకట్టు భూములకు నీరు పారుతుంది. బయ్యారం పరిధిలో వినియోగంలోకి వచ్చిన భూమి లెక్కల ప్రకారం అడవీ 1032 హెక్టార్లుండగా వ్యవసాయేతర భూమి 335 హెక్టార్లు, భంజరు భూమి 289 హెక్టార్లు, పశ్చిక ప్రాంతాలు 119 హెక్టార్లు, నికరంగా ఉన్న భూమి 1638, నీటి సౌకర్యం లేని భూమి 2089 హెక్టార్లుగా ఉంది. ప్రధాన పంటలు వరి, పత్తి, పసుపు, మొక్కజొన్న, పొగాకు సాగవుతున్నాయి.

దోమలు బాబోయ్... దోమలు... - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-నరసింహులపేట

ఈ వర్షాకాలంలో విపరీతమైన దోమలు విజంభించి ప్రజలపై దాడి చేస్తున్నాయి. గతంలో రాత్రిపూట ప్రజలను కుట్టే ఈ దోమలు ఇప్పుడు ఉదయం పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజలపై దాడి చేసి వారి రక్తాన్ని లాగేస్తున్నాయి.సన్నటి నల్లని ఈదోమలు కుడితే 'డ్రగ్ రెసిస్టెన్స్ మలేరియా' అనే కొత్త వ్యాధి వస్తుందని డాక్టర్లు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలు తోపాటు తండాలు వర్షాకాలానికి ముందే హాస్పిటల్ డాక్టర్ల తో సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంత చెప్పినా సంబంధించిన అధికారులు గ్రామ సర్పంచులు 'చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా' ఉన్నదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం వచ్చి 15 రోజులు కావస్తున్నా గత ఐదు రోజుల నుంచి తుఫాన్ వర్షం వస్తున్నా కూడా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలు, తండాలు ఇప్పటికీ కళ్ళు తెరవకపోవడం శోచనీయం. దీనివలన మండల అధికారులు ప్రజల విమర్శలకు గురవుతున్నారు. ఇప్పటివరకు గ్రామాలలో తండాలలో ఏ ఒక్క వార్డులో కూడా దోమల మందు చల్లించలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఈ కొత్త రకం సన్నటి దోమలు కుట్టడం వలన పిల్లలు,పెద్దలకు ఎక్కడ కొత్త వ్యాధులు వస్తాయోనని మండల ప్రజలు భయపడుతున్నారు. మండలంలోని గ్రామాలు శివారు తండాలలో కాలనీలలో ఈవర్షాలకు నీరునిల్వ ఉండి వాటిపై దోమలు కాపురం చేసి గుడ్లు (లార్వా) సంతానోత్పత్తిని పెంచుతాయి.నీరు నిల్వ ఉండే కాలనీలలో తండాలలో దోమల నిర్మూలన మందును చల్లి వాటిని నిర్మూలించవలసిన అధికారులు ఇప్పటి వరకు నిద్రమత్తులో జోగుతుంది. ఈ విషయంలోఏమి సమాధానం చెబుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.